# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 19-10-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:229 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## పండగ కానుక..

దీపావళి, ఇతర పండగల సీజన్‌ను పురస్కరించుకుని జాతీయ రహదారులపై తరచూ ప్రయాణించే వారికి కేంద్ర ప్రభుత్వం ఒక శుభవార్త చెప్పింది. ఇకపై ఫాస్టాగ్ యాన్యువల్ పాస్‌ను తమ స్నేహితులు, కుటుంబ సభ్యులకు బహుమతిగా ఇచ్చే సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ మేరకు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) తమ 'రాజ్‌మార్గ్‌యాత్ర' యాప్‌లో ఈ కొత్త ఫీచర్‌ను ప్రవేశపెట్టింది.



## తెలంగాణలో వైద్య విద్యార్థులకు తీపి కబురు

- ప్రభుత్వ పీజీ వైద్య కళాశాలల్లో 102 ఎండీ సీట్ల పెంపు
- సీట్ల పెంపునకు ఆమోదం తెలుపుతూ జాబితా విడుదల చేసిన ఎన్‌ఎంసీ
- మొత్తం 1376కు చేరిన ప్రభుత్వ పీజీ సీట్ల సంఖ్య
- అత్యధికంగా హైదరాబాద్ ఈఎస్ఐ ఆసుపత్రిలో 23 సీట్ల పెంపు

**హైదరాబాద్,అక్టోబర్18,(నిజం చెపుతాం)**

తెలంగాణలో పోస్ట్-గ్రాడ్యుయేట్ (పీజీ) వైద్య విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు జాతీయ వైద్య కమిషన్ (ఎన్‌ఎంసీ) శుభవార్త అందించింది. రాష్ట్రంలోని 9 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కొత్తగా 102 ఎండీ సీట్లను పెంచుతూ శుక్రవారం కీలక ప్రకటన విడుదల చేసింది. ఈ నిర్ణయంతో ప్రభుత్వ కళాశాలల్లో మొత్తం పీజీ సీట్ల సంఖ్య 1,274 నుంచి 1,376కు పెరిగింది. ఇది వైద్య విద్య ఆశావహులకు గొప్ప అవకాశంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.తాజాగా పెరిగిన సీట్లలో హైదరాబాద్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రి కళాశాలకు అత్యధికంగా 23 సీట్లు కేటాయించారు. ఆ తర్వాత నల్గొండ వైద్య కళాశాలకు 19, రామగుండం, సూర్యాపేట కళాశాలలకు చెరో 16 సీట్లు లభించాయి.



## తెలంగాణ ఉద్యమంలో యువత కీలక పాత్ర

**గ్రూప్-2 ఉద్యోగులకు నియామక పత్రాలను అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్: తెలంగాణ గ్రూప్-2 సర్వీస్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి శనివారం నియామక పత్రాల అందజేత కార్యక్రమం శిల్పకళవేదికలో జరుగుతోంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, సీఎస్, డీజీపీ హాజరయ్యారు. గ్రూప్-2 విజేతలతో పాటు వారి కుటుంబ సభ్యులకు ఆహ్వానం అందింది. మొత్తం 16 శాఖల్లో 18 రకాల పోస్టులకు సంబంధించిన 782 మంది గ్రూప్-2 ఉద్యోగాలకు సీఎం రేవంత్ చేతుల మీదగా నియామకపత్రాలు అందజేస్తారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... నిరుద్యోగులు అశించినట్లే నియామక ప్రక్రియను ప్రజాప్రభుత్వం వేగవంతం చేసిందన్నారు.దీపావళి వేళ ఇంతమంది కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తోందని సీఎం కొనియాడారు. యూనివర్సిటీల్లో ఉంటూ వేలాది మంది విద్యార్థులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని, ఎంతోమంది విద్యార్థులు ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు. తాము చనిపోయినా పర్వాలేదు.. యువత ఆకాంక్షలు నెరవేరుతాయని బలిదానాలు చేశారని చెప్పారు. ఎంతోమంది త్యాగాలతో వచ్చిన తెలంగాణలో ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరలేదని ఆయన అభిప్రాయపడ్డారు.



## దేశీయ రక్షణ రంగంలో కొత్త శకం

- నాసిక్‌లో తయారైన తొలి తేజస్ ఎంకే1ఏ విమానం విజయవంతం
- కొత్త ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్
- తేజస్ జెట్ల కోసం ఏర్పాటైన మూడో హాల్ యూనిట్ ఇది

**న్యూఢిల్లీ,అక్టోబర్18,(నిజం చెపుతాం)**

భారత రక్షణ రంగ స్వావలంబన దిశగా మరో కీలక ముందడుగు పడింది. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్) నాసిక్ కేంద్రంలో తయారు చేసిన మొట్టమొదటి తేలికపాటి యుద్ధ విమానం (ఎల్‌సీఏ) తేజస్-ఎంకే1ఏ శుక్రవారం తన తొలి ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుంది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలో ఈ యుద్ధ విమానం ఆకాశంలోకి ఎగిరి తన సత్తాను చాటింది.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కావాలి

- బీసీ బంద్‌కు మద్దతుగా కవిత మానవహారం
- ఆటోలో వచ్చి ఖైరతాబాద్ చౌరస్తాలో ధర్నా
- బీసీ బంద్.. ఆటోలో వచ్చి రోడ్డుపై బైఠాయించిన కవిత

**హైదరాబాద్,అక్టోబర్18,(నిజం చెపుతాం)**



బీసీ రిజర్వేషన్ల కోసం జరుగుతున్న బంద్‌లో పాల్గొన్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత... కాంగ్రెస్, బీజేపీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీల హక్కుల కోసం పోరాడుతున్నామని చెబుతూ అవే పార్టీలు బంద్‌లో పాల్గొనడం "హంతకులే నివాళులు అర్పించినట్లు" ఉందని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు.ఖైరతాబాద్ చౌరస్తాలో బీసీ బంద్‌కు మద్దతుగా ఏర్పాటు చేసిన మానవహారంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కవిత తన జాగృతి కార్యకర్తలు, నాయకులతో కలిసి ఆటోలో రావడం గమనార్హం.

## గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం

- గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్‌లో చెలరేగిన మంటలు
- బోగీ నుంచి పొగలు రావడంతో రైలు నిలిపివేత
- ఘటనలో మూడు కోచ్‌ల దగ్ధం



పంజాబ్‌లో ప్రయాణికులతో వెళుతున్న గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం సంభవించినా, సిబ్బంది అప్రమత్తతతో అందరూ సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటన సిర్హింద్ రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది.పూర్తి వివరాల్లోకి వెళితే... అమృత్‌సర్ నుంచి సహర్సా వెళుతున్న గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్ రైలు ( 12204) అంబాలాకు అర కిలోమీటరు దూరంలో ఉండగా, ఒక బోగీ నుంచి దట్టమైన పొగలు రావడాన్ని సిబ్బంది, ప్రయాణికులు గమనించారు.



## కొత్త కూటమి

- పాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏర్పాటైన కొత్త మతపరమైన కూటమి
- 'అహ్లే-ఇ-సున్నత్ పాకిస్థాన్' కూటమికి టీఎల్‌పీ నాయకత్వం
- కూటమికి మద్దతు ప్రకటించిన మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ పార్టీ

**అక్టోబర్18,(నిజం చెపుతాం)**

ఇప్పటికే అంతర్గత, బాహ్య సమస్యలతో సతమతమవుతున్న పాకిస్థాన్ ప్రభుత్వానికి మరో కొత్త, భారీ తలనొప్పి వచ్చిపడింది. పలు మతపరమైన సంస్థలు, మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ పార్టీ ఏకమై ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించేందుకు సిద్ధమవుతుండటంతో దేశంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## 42% బీసీ రిజర్వేషన్లకు కేంద్రమే అడ్డంకి

- ఆమనగల్లులో బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బంద్
- బంద్‌కు మద్దతు ప్రకటించిన మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే నారాయణరెడ్డి



**హైదరాబాద్,అక్టోబర్18,(నిజం చెపుతాం)**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, కావాలనే అడ్డుపడుతోందని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పంపిన రిజర్వేషన్ల బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని, కేంద్రం చొరవ తీసుకుంటేనే బీసీలకు న్యాయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.బీసీ ఐక్య వేదిక పిలుపు మేరకు ఆమనగల్లు పట్టణంలో జరిగిన బంద్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే నారాయణరెడ్డి హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీ రిజర్వేషన్ల కోసం మరో ఉద్యమం జరగాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు."రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు మా ముఖ్యమంత్రి దేశంలోనే ఆదర్శంగా కులగణన చేపట్టారు. ఆ నివేదిక ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో ఇచ్చి గవర్నర్‌కు పంపాము. అయితే ఈ ఫైల్ రాష్ట్రపతి వద్ద నిలిచిపోయింది. ఈ విషయాన్ని ప్రతిపక్షాలు గమనించాలి. బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని జూపల్లి వివరించారు. తరతరాలుగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలు వెనుకబడిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## నా మాట తప్పయితే రాజకీయ సన్యాసం తీసుకుంటా

- 52 శాతం ఉన్న బీసీలను 42 శాతంగా చూపించారన్న ఈటల
- తమిళనాడు తరహాలో సర్వే చేసి బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్
- గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు బీసీలను వంచించాయని విమర్శ



**హైదరాబాద్,అక్టోబర్18,(నిజం చెపుతాం)**

బీసీ రిజర్వేషన్ల విషయంలో తాను చేసిన ఆరోపణలు అవాస్తవమని తేలితే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని, ఎక్కడైనా చర్చకు సిద్ధమని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. బీసీ బంద్‌లో భాగంగా జూబ్లీ బస్టేషన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బీసీల విషయంలో అనుసరిస్తున్న వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.బీసీ రిజర్వేషన్లను అమలు చేయడం సాధ్యం కాదని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించారని ఈటల గుర్తుచేశారు. వాస్తవాలు తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేస్తోందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం చెబుతున్న బీసీ జనాభా లెక్కలు పూర్తిగా తప్పులతడక అని, 52 శాతం ఉన్న బీసీలను 42 శాతంగా చూపడం కాకి లెక్కలు చెప్పడమేనని విమర్శించారు. ప్రభుత్వం నామమాత్రంగా కమిషన్లు వేస్తోందే తప్ప, వాటిని అమలు చేయడంలో నిజాయతీ చూపడం లేదని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా బీసీల విషయంలో ఇలాగే వ్యవహరించిందని ఈటల విమర్శించారు. కేసీఆర్ హయాంలో సర్వేలు చేసి, కమిషన్లు వేసినా చిత్తశుద్ధి లేకపోవడం వల్లే బీసీలకు న్యాయం జరగలేదని అన్నారు.



## ప్రభుత్వంతో చర్చలు సఫలం

- ఏపీ విద్యుత్ ఉద్యోగుల నిరవధిక సమ్మె విరమణ
- పలు ప్రధాన డిమాండ్లను అంగీకరించిన యాజమాన్యం
- శుక్రవారం అర్ధరాత్రి 2 గంటల వరకూ సాగిన చర్చలు

**అమరావతి,అక్టోబర్18,(నిజం చెపుతాం)**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల నిరవధిక సమ్మె ప్రతిపాదనను చివరి నిమిషంలో వెనక్కి తీసుకున్నారు. విద్యుత్ యాజమాన్యం, ఉద్యోగ సంఘాల మధ్య జరిగిన సుదీర్ఘ చర్చలు ఫలప్రదమయ్యాయి. గురువారం అర్ధరాత్రి వరకు సాగిన చర్చల్లో పలు అంశాలపై ఏకాభిప్రాయం కుదిరింది.

# తల్లాడ మండలంలో కొనసాగుతున్న బీసీ బందు...

హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ డాక్టర్ తేల్లూరి చిన్న ఏసు

తల్లాడ అక్టోబర్ 18 (నిజం చెప్తాను) ఈరోజు తెలంగాణ రాష్ట్రం లో బీసీ సంఘాలు జేఏసీ పిలుపుమేరకు తల్లాడ మండలంలో బీసీ బందు కొనసాగుతుంది తెలంగాణ స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేసి తీరాల్సిందే అని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు అన్ని రాజకీయ పార్టీలు బందుకు శనివారం పిలుపునిచ్చాయి ఆయా విద్యాసంస్థలు స్కూల్లు వ్యాపార వాణిజ్య సంస్థలు సైతం అందుకు మద్దతు ప్రకటించడం జరిగింది ఈ యొక్క బందుకు అన్ని పార్టీ వర్గాలు ఎమ్మార్పీఎస్ టిడిపి టిఆర్ఎస్ కాంగ్రెస్ అన్ని పార్టీల వారు ఈ యొక్క బందులో పాల్గొనడం జరిగింది నిజం న్యూస్ తల్లాడ మండలం





# బీసీలకు 42 శాతం రిజర్వేషన్...అమలు చేయాలి





**-బీసీలకు వామపక్ష పార్టీల మద్దతు..**

చర్ల అక్టోబర్ 18( నిజం చెపుతాం)కాంగ్రెస్ పార్టీ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని మోసం చేసిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిసిలను ఆడుకొంటున్నాయని ఆరోపించారు కోర్టులో 42 శాతం నిలబడదని తెలసి అడవుడిగా జిఓ తీసుకొచ్చి కాంగ్రెసు ప్రభుత్వం బిసిలను మోసం చేసింద ని బిఆర్. ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు బిసి సంఘల రాష్ట్ర నాయకుల పిలుపు తో శనివారం చర్లలో బంధు నిర్వహించారు బందుకు వర్తక సంఘాలు వాన పక్ష పార్టీలు కుల సంఘాల నాయకులు. మద్దతు పలికారు స్వచ్ఛందంగా షాపులు మూసివేశారు బస్సులు ఆటోలు. పెట్రోల్ తిరగలేదు బంకులు మూతపడ్డాయి. రోడ్లన్నీ నిర్మానుసంగా మారాయి. దీంతో ప్రయాణికులు ఇక్కట్లు పడ్డారు రాష్ట్ర బందులో భాగంగా చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ బీసీల కు 42% రిజర్వేషన్ కల్పించాలని. మోటర్ సైకిల్ పై పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో. పద్మశాలి బిసి సంఘాలు. యాదవ. రజిక. నాయిబ్రహ్మన. నాయకులు వామపక్ష పార్టీలనాయకులు మచ్చ రామారావు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ముసలి సతీష లు స్వచ్ఛందంగా బంద్ కు మద్దతు పలికారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు బి ఆర్. ఎస్. పార్టీ నాయకులు కార్యకర్తలు వామపక్షాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో బంధు లో పాల్గొన్నారు..

# డిచ్ పల్లి మండలం కేంద్రంలో సంపూర్ణ బిసి బంద్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18 (నిజం చెపుతాం):-

నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం లో బిఆర్ఎస్,న్యూడేమోక్రసి,ప్రజాపంతా పార్టీల ఆధ్వర్యం లో డిచ్ పల్లి మండల కేంద్రం లొ వివిధ పార్టీల ఆధ్వర్యంలో బంద్ విజయవంతంగ నిర్వహించారు.ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు దాసరి లక్ష్మి నర్సయ్య,శక్కరికొండ కృష్ణ, న్యూడేమోక్రసి నాయకులు, జేపి.గంగాధర్,వాసరి సాయినాథ్,ప్రజాపంతా నాయకులు బి.మురళి మాట్లాడుతు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కొరకు బీసీ సంఘాలు ఇచ్చిన బందు పిలుపులో భాగంగా డిచ్ పల్లి మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలు,వ్యాపార సముదాయలు బంద్ చేయడంజరిగింది.కొందరు వ్యాపారాస్తులు బందుకు మద్దతుగా ముందుగానే బందు పెట్టున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించింది.రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% శాతాన్ని చట్టంగా జీవో 9 ని విడుదల చేసింది. బీసీలకు స్థానిక సంస్థల తో పాటు విద్యా,ఉద్యోగ రిజర్వేషన్లు 42 శాతం చేయడాన్ని జీర్ణించుకోలేని జాగృతి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు హైకోర్టుకు పోగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చెల్లదు అని కొన్ని వారాలు హైకోర్టు స్టే ఇచ్చింది. స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలు అక్టోబర్ 18న రాష్ట్ర బందును ప్రకటించాయి.కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా బీసీలకు రిజర్వేషన్లు విద్యా, ఉ ద్యోగాల,రాజకీయంగా 42 శాతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని బందుకు మద్దతు తెలుపుతూ రాష్ట్రంలోని రైతులు,ప్రజలు,విద్యార్థులు,ప్రజాస్వామిక వాదుల,మేధావులు మద్దత్తు తెలిపారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పద్మారావు,సాయన్న, లింగం,నర్సయ్య,అంజన్న,నాయకులు న్యూడేమోక్రసి నాయకులు దాస్,ప్రజాపంతా నాయకులు మోహన్.పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ ధ్యేయంగా నేడు తెలంగాణ బంద్.. బీసీ సంఘాల పిలుపు..

ఊర్కొండ న్యూస్( నిజం చెపుతాం ) అక్టోబర్ 18నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంమండల కేంద్రంలో ఈరోజు బీసీ బంద్: బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ ధ్యేయంగా నేడు తెలంగాణ బంద్.. బీసీ సంఘాల పిలుపు. తెలంగాణ బీసీ బంద్:బీసీ రిజర్వేషన్ల పరిరక్షణే ధ్యేయంగా తెలంగాణ బంద్ కు బీసీ సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో బంద్ కు బీసీ సంఘాల నేతలు ఏకతాటిపైకి వచ్చి మద్దతు తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి, బీసీ %జీూజ% నేతలు డిమాండ్ . ఇక తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో. 42 శాతం కోటా కోసం నేడు తెలంగాణ బంద్ కు పిలుపునిచ్చారు బీసీ సంఘాల నేతలు. నేటి బంద్ కు కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు మద్దతు తెలియజేశాయి .42శాతం %దీజ% రిజర్వేషన్లు రాజ్యాంగ బద్ధంగా ఇవ్వాలని అన్ని పార్టీ బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బీసీ హక్కుల కోసం బీసీ బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ సంఘాలు పిలుపునిచ్చారు. ఊర్కొండ చౌరస్తా వద్ద ధర్నా కార్యక్రమం వందలాది మంది బీసీ సంఘాలు, యువకులు, పాల్గొన్నారు. బీసీలకు రాజకీయ ప్రాధాన్యం ఇవ్వాలి%ొ% సరైన వాటా ఇవ్వాలి%ొ% అంటూ నినాదాలు చేశారు. బీసీ పట్ల నిర్లక్ష్యం ఆపాలని, బీసీలకు సమాన హక్కులు కల్పించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వివిధ పార్టీ బీసీ సంఘాల నాయకులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ బందోబస్తు మధ్య ధర్నా కార్యక్రమం విజయవంతం చేశారు



# రేపటి నుంచి టీమిండియా-ఆసీస్ వన్డే సిరీస్

క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య వన్డే సిరీస్‌కు రంగం సిద్ధమైంది. మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో భాగంగా తొలి వన్డే రేపు (అక్టోబర్ 19, ఆదివారం) పెర్త్ వేదికగా జరగనుంది. ఈ సిరీస్ కోసం ఇరు జట్లను కొత్త కెప్టెన్లు నడిపిస్తుండటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. టీమిండియాకు యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ సారథ్యం వహిస్తుండగా, ఆస్ట్రేలియా జట్టుకు మిచెల్ మార్ష్ నాయకత్వం వహిస్తున్నారు.

# ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ చెక్కు అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్- ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్

నేరడిగొండ అక్టోబర్ 18(నిజం న్యూస్, ప్రతినిధి):నేడు నేరడిగొండ మండలంలోని బొందిడి గ్రామానికి చెందిన రాథోడ్ గోవింద్ రావు ఇటీవలే మృతి చెందగా వారి ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ నందు వారికి వచ్చిన చెక్కును వారి కొడుకు రాథోడ్ ప్రఫుల్ కి రూ.5,50,000/- బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్, ఎస్బిఐ లైఫ్ ఎల్ ఎం రాము జాదవ్,స్టాఫ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాధికారా సాధనకై బీసీలంతా ఏకమవ్వాలి

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి**

బోథ్ అక్టోబర్ 18( నిజం న్యూస్, ప్రతినిధి ):తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు ఏకమై రాజ్యాధికారం కోసం కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి అన్నారు.స్థానిక సంస్థల్లో బీసీలకు 42% చట్టబద్ధ రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు బోథ్ పట్టణంలోని వర్తక వ్యాపార సముదాయాలు స్వచ్ఛంద బంద్ పాటించాయి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా డెడికేషన్ కమిటీ, కులగణన, చట్టసభలు శాసనసభ, శాసనమండలిలో చర్చించి అన్ని రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టుకొని రాష్ట్ర గవర్నర్ కి, రాష్ట్రపతికి పంపితే బీసీల నోటికి అందవలసిన ముద్దను కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ రాజ్యాంగ అధినేతలను, కోర్టులను ప్రభావితం చేసి నేలపాలు చేస్తుందని, తక్షణమే బీసీల 42 శాతం రిజర్వేషన్ కోసం రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపీలు దేశ ప్రధానిపై ఒత్తిడి తీసుకువచ్చి, అన్ని బీసీ సంఘాలను, అన్ని రాజకీయ పార్టీలను అఖిలపక్షంగా ఢిల్లీకి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, ఆత్మ చైర్మన్ గోర్ల రాజు, మాజీ వైస్ ఎంపీపీ లింభాజీ,మాజీ ఎంపీటీసీ షేక్ రజియా బేగం నాజర్ అహ్మద్,కుర్మే మహేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ అబ్రహార్, ఆత్మ డైరెక్టర్ కొట్టాల గంగారెడ్డి, గడ్డల నారాయణ, రహీం, ఆబూద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజశేఖర్, మెరుగు భోజన్న, అనిల్ అప్పు, నరసింహదాసు, రవి, అమేర్, యూసుఫ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ఉమేష్, ప్రధాన కార్యదర్శి దేవిదాస్, కౌసర్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని నిరసన తెలుపుతున్న టీఆర్ఎస్ నాయకులు

నేరడిగొండ అక్టోబర్ 18( నిజం న్యూస్, ప్రతినిధి ): ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లో ఈ రోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బీసీ జేఏసి, భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అదేశానుసారం తెలంగాణ బంద్ లో భాగంగా నేరడిగొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, వ్యాపార సముదాయాలను మూసి వేయించి మండల భారాస నాయకులు బంద్ నిర్వహించారు. అనంతరం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని, 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, వీడీసీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, నేరడిగొండ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, భారాస నాయకులు సాబ్లే ప్రతాప్ సింగ్, పండరి, మహేందర్ రెడ్డి,సాబ్లే సంతోష్ సింగ్, శేఖర్, లక్ష్మణ్, మదన్, శ్రీను, సీతారాం, అనిల్, రవి, నగేష్, ఖదీర్, సుందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. తేజాపూర్ గ్రామం లో నిరసన చేపట్టిన బీసీ సంఘ యూవకులు నేరడిగొండ మండలం లోని తేజాపూర్ గ్రామం లో బీసీ సంఘాల యువకులు బీసీ లకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని గ్రామంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాలను మూసి వేయించారు.





అనంతరం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఇందులో బీసీ సంఘాల సభ్యులు రజక సంఘం అధ్యక్షులు నేరెల్లి శేఖర్, నల్ల లక్ష్మణ్, ఎస్.కె మౌలానా, సిర్ల రమణ, జంగంపల్లి రమేష్, జంగంపల్లి సర్వేష్, మధుకర్, వేణు, నల్ల సంతోష్, పల్లి మల్లేష్,సుంకపు సంతోష్,జంగంపల్లి నాగరాజ్, అరుణ్,ప్రభాకర్ రంజిత్, అమీర్ తదితరులు ఉన్నారు.

# బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారిని దేవాలయాన్ని దర్శించిన శృంగేరి పీఠాధిపతి





**- స్వాగతం పలికిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**

అక్టోబర్ 18 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా బాసరలోని జ్ఞాన సరస్వతి దేవాలయాన్ని శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతి స్వామి దర్శించారు. ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వామిని ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ స్వామికి స్వాగతం పలికి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆయన ఆలయ పునర్నిర్మాణ ప్రణాళికను మ్యాప్ ద్వారా స్వామికి వివరించారు.దేశంలోని పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఒకటైన బాసర ఆలయాన్ని సందర్శించినందుకు కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే, దేవాలయ అభివృద్ధికి స్వామి సూచనలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.శృంగేరి పీఠాధిపతి మాట్లాడుతూ, వ్యాసమహర్షి తపస్సు చేసిన ఈ భూమి పుణ్యమైనదని, సరస్వతి అమ్మవారి ప్రత్యక్ష సాన్నిధ్యం ఉన్న ఈ క్షేత్రం ఆధ్యాత్మికంగా ఎంతో మహత్తరమని తెలిపారు

# బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ బంద్

**-కొమిరిశెట్టి సాయిబాబా.**

శేరిలింగంపల్లి, అక్టోబర్ 18 సిటిజెన్ టైమ్స్ : - ఈరోజు అనగా 18/10/2025 న శేరిలింగంపల్లి నియోజకవర్గం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ బంద్ కార్యక్రమంలో భాగంగా హెచ్ సీ యు బస్ డిపో నందు తెలంగాణ బంద్ కు సంపూర్ణ మద్దతు మరియు సంఘీభావం తెలపాలని బస్ డిపో కార్మికులను కోరిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులూ మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ "రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బీసీ లకు చట్టసభలలో మరియు విద్యా, ఉద్యోగాలలో 42% చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం " అని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు,సాగర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ , శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ ,చెన్నం రాజు , ఆంజమ్మ ,రాజు ముదిరాజ్ , నాగపురి అశోక్ యాదవ్ ,రమేష్ గౌడ్ ,అజయ్ గౌడ్ ,బాలమణి , మాధవి తదితరులు పాల్గొనడం జరిగింది.



# బిసి లకు 42% రిజర్వేషన్‌కు మద్దతుగా నిర్వహించిన బంద్‌లో మారబోయిన రవి యాదవ్.

శేరిలింగంపల్లి, అక్టోబర్ 18 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గుల్మోహర్ పార్క్ సిగ్నల్ మరియు మసీద్‌బండ్ సర్కిల్ వద్ద బీసీ రిజర్వేషన్‌కు సమర్థనగా నిర్వహించిన బంద్‌కు గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ భారీ హాజరుతో మద్దతు ప్రకటించి పాల్గొనారు. బంద్ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు సహా పాల్గొన్నారు. రవి యాదవ్ మాట్లాడుతూ : “ బీసీ బిడ్డలు తమకు రిజర్వేషన్లు కావాలని కోరుతున్నారు. బీసీ సముదాయానికి న్యాయమైన రిజర్వేషన్ కల్పించబడాలి. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీ లు బంద్ కు మద్దతు పేరుతో డ్రామాలు చేస్తున్నాయి. హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్లు వ్యవహరిస్తున్నారు. బీసీల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం వారి పక్కనే నిలబడుతుంది. న్యాయం జరిగే వరకు మేము సాగించే సంఘటిత కృషిని ఆగనివ్వం.” కార్యక్రమం ద్వారా బీసీ సముదాయానికి సంబంధించిన న్యాయ సమస్యలకు ప్రజా మద్దతు లభించడం, స్థానిక నేతల మధ్య ఐక్యత పెరగడం స్పష్టం అయింది. స్థానిక నాయకత్వం ఈ నిరసన చర్య ద్వారా ప్రభుత్వానికి బీసీ సమస్యపై తక్షణ చర్యలు చేపట్టాలనే సంకేతాన్ని పంపింది. ఈ కార్యక్రమం లో కే.ఎన్.రాములు, మల్లేష్ ముదిరాజ్, వెంకటరెడ్డి, వెంకటాచారి, గడ్డం శ్రీనివాస్, గంగాధర్ గౌడ్, అనిల్ గౌడ్, నవీన్



గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, శంకర్, రాంబాబు, శ్రీశైలం యాదవ్, జంగయ్య, కె రాజు చారి, రమేష్, అనిల్ యాదవ్, సతీష్ గౌడ్, మున్నా, శివాజీ, వెంకట్, కృష్ణ, అల్లం, నర్సింహా, బాలరాజ్, రజాక్, రామ దేవి, స్వరూప, పద్మ, దివ్య, నాగమణి, మాలతి తదితరులుపాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో తెలంగాణ బీసీ బంద్.. డిపోల్లోనే ఆర్టీసీ బస్సులు మూతపడ్డ విద్యాసంస్థలు..

### -శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..

శేరిలింగంపల్లి, అక్టోబర్ 18 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి డివిజన్ లోగల గుల్మోహర్ పార్క్ సర్కిల్ వద్ద “ఓల్డ్ ముంబయ్ హైవే” పై కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక బీసీ నాయకులతో కలిసి వాహనాల రాకపోకలు నిలిపివేసి ధర్నా నిర్వహించారు. అనంతరం గుల్మోహర్ పార్క్ సర్కిల్ నుండి లింగంపల్లి సర్కిల్ వరకు తెలంగాణ బీసీ బంద్ లో భాగంగా పాదయాత్ర చేపట్టారు. అనంతరం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ తో చందానగర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుండి ర్యాలీగా మొదలుకుని న్యూ ముంబై హైవే గుండా చందానగర్ లోని అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకుని వారికీ పూలమాలలతో నివాళులర్పించారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు శేరిలింగంపల్లిలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించినట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు, విద్యాసంస్థలు, వ్యాపారవేత్తలు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నట్లుగా తెలిపారు. “బంద్ ఫర్ జస్టిస్” ను విజయవంతం చేసిన ప్రతి బీసీ జేఏసీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది ఆరంభం మాత్రమే అని తెలంగాణ బీసీ లకు న్యాయం జరిగే వరకు పోరాటం సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హఫీజ్పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్, తెలంగాణ బీసీ జేఏసీ నాయకులు రాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ లక్ష్మినారాయణ గౌడ్, మాజీ కౌన్సిలర్ రామస్వామి, సీనియర్ నాయకులు యాదా గౌడ్, ప్రధాన కార్యదర్శి చింతకింది రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సీపీఎం కార్యదర్శి శోభన్, జిల్లా సగర సంఘం అధ్యక్షులు శేఖర్, గోపాల్ యాదవ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రాంచందర్ యాదవ్, ఆర్ కే సాయన్న, రాజ్ కుమార్ ముదిరాజ్, సుధాకర్, సురేష్ రాథోడ్, గఫుర్, సయ్యద్ నయీమ్, విజయ్, గణేష్, మల్లేష్ గౌడ్, శశాంక్, పవన్, కుటుంబరావు, మహేష్ చారీ, ఆటో యూనియన్ నాయకులు వహీద్, వెజిటేబుల్ మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ ఖాజా పాషా, వినయ్, సాయి, ప్రసాద్, మహిళలు కుమారి, కళ్యాణి, లక్ష్మి, గౌసియా, ఫాతిమ, శేరిలింగంపల్లి బీసీ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 42రిజర్వేషన్ సాధించేంతవరకు పోరాటం కొనసాగిస్తాం

### - హుజూర్నగర్ బిసి బందుకు సంపూర్ణ మద్దతు తెలియజేసిన అఖిలపక్షానికి ప్రజా సంఘాలకు ప్రత్యేక ధన్యవాదాలు
### - హుజూర్నగర్ జెఏసి కన్వీనర్ ధూళిపాల శ్రీనివాస్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించేంతవరకు బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పక్షాల మద్దతు ఉద్యమాన్ని ముందు కొనసాగిస్తామని హుజూర్నగర్ జెఏసి కన్వీనర్ ధూళిపాల శ్రీనివాస్ అన్నారు. శనివారం బీసీలకు 42% రిజర్వేషన్ అంశంపై ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 9 హైకోర్టు స్టే విధించడానికి నిరసనగా, బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని షెడ్యూల్ 9 లో చేర్చాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు అన్ని రాజకీయ పక్షాలు మద్దతు తెలియజేస్తూ ఆ కార్యక్రమంలో భాగంగా హుజూర్నగర్ పట్టణం సంపూర్ణ బంద్ కు సహకరించిన అన్ని రాజకీయ పక్షాలకు కుల సంఘాలకు కార్మిక సంఘాలకు ఉద్యోగుల సంఘాలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో హుజూర్నగర్ పట్టణ వ్యాపార వర్గాల సంపూర్ణ సహకారంతో బందును జయప్రదం చేశామన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్,



సిపిఎం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సిపిఐ పట్టణ ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జక్కుల రమేష్, బీఎస్పీ పార్టీ నాయకులు వివిధ ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బీసీలు వెనుకబాటు గురయ్యారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కి బిల్లు పంపించిన దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని లేనియెడల బీసీల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధకుల సంఘాల నాయకులు , కార్మిక సంఘాల నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# బీసీ నాయకులు చేసిన బందు సంపూర్ణ

మఠంపల్లి మండలం అక్టోబర్ 18 నిజం చెపుతాం న్యూస్ రూరల్ మఠంపల్లి మండలం కేంద్రంలో ఈరోజు బీసీల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బంధుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో మఠంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ సిపిఎం సిపిఐ టిడిపి టిఆర్ఎస్ మద్దతు ప్రకటించి అందులో పాల్గొన్నారు పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు దుకాణాలు బందు చేశారు అనంతరం మఠంపల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకు నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్ మాట్లాడుతూ రిజర్వేషన్లు విషయమై బిజెపి దొంగ వైఖరి అలంబిస్తుందని ఆలోచించారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే విధంగా పార్లమెంట్లో బిల్లు పాస్ చేసి చట్టం చేసి బీసీలకు 42 శాతం అమలు చేయాలని డిమాండ్ చేసినారు బీసీ సంఘాలు ఐక్యంగా పోరాడాలని మీకు సిపిఎం పార్టీ మద్దతు ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు జగన్ మోహన్ రెడ్డి మండల కమిటీ సభ్యులు సయ్యద్ రమ్య పి రాములు కంటుకోటయ్య తిరపయ్య పొదిల రవి రవి ఎం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు



# స్నేహబంధానికి నిదర్శనం..

### - చిన్ననాటి మిత్రునికి చేయూత...

ఆలేరు, అక్టోబర్ 18 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005%-%06 సంవత్సరంలో పదో తరగతి బ్యాచ్‌లో చదివిన విద్యార్థులు తమ చిన్ననాటి మిత్రుడు కొత్తోజు వెంకటేష్ అనారోగ్య కారణంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకుని,మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు.మిత్రత్వానికి నిదర్శనంగా 2005%-%06 బ్యాచ్ మిత్రులందరూ ఏకమై,తమ వంతు సహాయంగా వెంకటేష్ ఇంటికి వెళ్లి కావలసిన నిత్యావసర సరుకులు,బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితులు జీవితాంతం మిత్రులుగానే ఉండాలి.మనలో ఎవరికైనా కష్టం వచ్చినప్పుడు అందరం కలసి చేయూత ఇవ్వడం మన బాధ్యత అని తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో మంగ అరవింద్,వస్పరి సంపత్



కుమార్,ఎలుగల నరేష్,జూకంటి కృష్ణ,కుందెన చైతన్య,దొంకెన కిశోర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నాకు సహాయం చేసిన 2005%-%06 టెన్త్ బ్యాచ్ మిత్రులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని అన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం విజయవంతం అయిన బీసీల బంద్ కార్యక్రమం

### - హాజరైన బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్

సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్18,(నిజం చెపుతాం):42 శాతం బీసీ రిజర్వేషన్ల హైకోర్టు స్టే నిరసిస్తూ బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అన్ని బీసీ సంఘాలు కుల సంఘాలు అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని దుకాణాలను వ్యాపార సంస్థలను విద్యాసంస్థలను బందు చేసి స్థానిక చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లేపల్లి లక్ష్మణ్ గౌడ్,మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కోరారు.గవర్నర్ దగ్గర కేంద్ర ప్రభుత్వం దగ్గర బీసీ రిజర్వేషన్లపై పెండింగ్ లో ఉన్న 9 వ, తొమ్మిదవ షెడ్యూల్ కింద తక్షణమే(జి ఓ),ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ,మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్,కొప్పు



రామకృష్ణ,మండల కార్యదర్శి ఉప్పరగోని రాజు, అఖిలపక్ష నాయకులు ఉప్పల లింగస్వామి,అక్బర్ అలీ,ఏపూరి సతీష్,వీరమల్ల వెంకటేష్ గౌడ్, బచ్చనబోని గాలయ్య యాదవ్, సిలివేరు అంజయ్య,దుబ్బాక భాస్కర్, వీరమల్ల యాదయ్య,పందుల యాదగిరి,దొంతగోని పెద్దులు,గుంటోజ్ శ్రీనివాస చారి,వంగరి రఘు,బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,సూరపెల్లి శివాజీ,రత్తుపల్లి యాదయ్య,దూసరి వెంకటేష్ గౌడ్, బైకని నరేందర్ యాదవ్,సురపెల్లి వెంకటేష్,ఎలిజాల శ్రీను,సికిలమెట్ల వెంకటేష్,పందుల రాజు,బొమ్మగోని చంద్రయ్య,అంతటి స్వామి గౌడ్ రేవనపల్లి గోపాల్,బద్దుల యాదగిరి, తదితరులు,పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణ కమిటీ ఏర్పాటు

ఆలేరు, అక్టోబర్ 18 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం భూమి పూజ ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణ కమిటీని కూడా ఏర్పాటు చేశారు.ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులు కొలుపుల హరినాథ్,అధ్యక్షులు కొంచెం ఆంజనేయులు,ఉపాధ్యక్షులు యాట రాము,బరిగే శ్రీనివాస్ ముదిరాజ్,కోశాధికారి పొన్నం శంకర్,ప్రధాన కార్యదర్శి యాట సతీష్,కార్యనిర్వహణ సభ్యులు పూల శ్రవణ్,ఏదుల రాజు,భీమేష్,కరుణాకర్,కార్యవర్గ సభ్యులు నీలం నరేష్,అంకర్ల యాదగిరి,పొన్నం బాలయ్య,సలహాదారులు పూల నాగయ్య,మధు ముదిరాజ్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ఈ ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తి



చేసి,ప్రతి సంవత్సరం ఘనంగా జాతర నిర్వహించేలా కృషి చేస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు,గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీ సంఘాల ఆధ్వర్యంలో విజయవంతమైన బిసి బంద్



ఆలేరు, అక్టోబర్ 18 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బంద్ విజయవంతంగా నిర్వహించబడింది.వ్యాపారస్తులు సంపూర్ణంగా బంద్‌కు సహకరించారు.ఈ సందర్భంగా సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖైరి విశ్వనాథం గౌడ్ మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు అఖిలపక్షంగా కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి,బీసీ జనాభా ప్రకారం స్థానిక సంస్థల్లో పాటు విద్య, ఉద్యోగాలు,రాజకీయ చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జంగ స్వామి,భోగ శ్రీనివాస్,గడ్డం నాగరాజు,మామిడాల అంజయ్య,మాసాపేట రాజు,దాసరి ఆంజనేయులు,నమిలే రాజయ్య,ఆరె.మల్లేష్ గౌడ్,చాడ రాజు,పోతు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లను కల్పించుటకు పార్లమెంటులో బిల్లు ఆమోదించాలి

### - మోటకొండూరు మండల అఖిలపక్ష రాజకీయ పార్టీల డిమాండ్

మోటకొండూరు: అక్టోబర్ 18(నిజం చెపుతాం)మోటకొండూరు మండల కేంద్రంలో అఖిలపక్ష పార్టీల మరియు బీసీ రాజకీయ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రాష్ట్ర బంద్ కార్యక్రమంలో భాగంగా మండలంలో సంపూర్ణ రాష్ట్ర బంధు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు అధ్యక్షత నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ...42 శాతం బీసీ రిజర్వేషన్ల కు పార్లమెంటులో చట్ట భద్రత కల్పించి బిల్లు ఆమోదించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది అని కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి అమలు చేయాలని బీసీలంతా ఐక్యతతో ఉండి రిజర్వేషన్లు అమలు అయ్యేవరకు పోరాటం నిర్వహించాలని వారు అన్నారు. రిజర్వేషన్లు కల్పించకపోవడంతో బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగలేకపోతున్నారని రాష్ట్రంలో 56శాతం బీసీలు ఉంటే 42శాతం రిజర్వేషన్లు మాత్రమే అమలు చేయాలని కోరుతున్నామని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్ రాష్ట్రపతికి పంపిస్తున్న నెలలు గడుస్తున్న ఆలస్యం చేస్తుందని అన్నారు.రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకపక్షంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సూచించినప్పటికీ గవర్నర్ ఎందుకు అమలు చేయలేకపోతున్నారని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్ని రాజకీయ పార్టీల జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బంద్ కు తెలంగాణ రాజ్యాధికార పార్టీ మద్దతు

**- టిఆర్పి మునుగోడు నియోజకవర్గ నాయకులు గట్టు మొగులయ్య**

చౌటుప్పల్,అక్టోబర్ 18 నిజం చెపుతాం):రాష్ట్ర వ్యాప్తంగా శనివారం రోజు బీసీ సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపు మేరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ(టిఆర్పి)పూర్తి స్థాయి మద్దతు ప్రకటించింది.నిన్నటి బంద్ లో పాల్గొన్న గట్టు మొగలయ్య మాట్లాడుతూ.. మా టిఆర్పి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల మున్సిపాలిటీ మరియు మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలను, కార్యాలయాలను, శాంతియుతంగా, వ్రాతపూర్వకంగా వినతి పత్రాలు ఇచ్చి పార్టీ శ్రేణులు బీసీ సంఘాలతో కలిసి బంద్ చేయడం జరిగింది. బీసీ లకు 42 శాతం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల విషయంలో మా పార్టీ పరంగా పూర్తి మద్దతిస్తుందని,బీసీ ఇతర ప్రజా సంఘాల సహకారం, పోరాటం తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర అని వారి అభ్యున్నతికి వారితో కలిసి నడుస్తుందని 42 శాతం రిజర్వేషన్ల సాధనకు బిసి సంఘాలు చేసే ఉద్యమానికి,రాష్ట్రంలో స్థాపించిన



ఏకైక బీసీ పార్టీ నేత తీన్మార్ మల్లన్న బీసీలను చైతన్య పరచడంలో ముందంజలో ఉంటూ,పార్టీగా,బీసీలుగా మా మద్దతు ఉంటుందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ మునుగోడు నియోజకవర్గ నాయకులు గట్టు మొగలయ్య ముదిరాజ్,బీసీ నాయకులు బండి శ్రీనివాస్,కానుగు శేఖర్, ముటుకులోజు సాయి నిఖిల్,జగన్,కిరణ్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజపేట లో బీసీ బందు విజయవంతం

**-బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే మాధ్యేయం.. జూకంటి ప్రవీణ్ కుమార్**

రాజపేట,అక్టోబర్18(నిజంచెపుతాం) బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధనే లక్ష్యంగా బీసీ సంఘాల పిలుపు మేరకు శనివారం రాజపేట మండల కేంద్రంలో నిర్వహించిన బీసీ బంద్ లో బీసీ సంఘం తో పాటు బీజేపీ,కాంగ్రెస్, సీపీఐ,ఎమ్మార్పీఎస్,వివిధ కుల సంఘాల నేతలు, జూకంటి ప్రవీణ్ కుమార్,నమిల మహేందర్ గౌడ్,మేక రమేష్,చిగుళ్ల లింగం,ఇంజ మహేష్ లు మాట్లాడుతూ. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు మా పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు.నేడు నిర్వహించిన బీసీ బందు ఆరంభం మాత్రమేనన్నారు. రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు బీసీ సమాజం సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను, వర్తక వ్యాపార, వాణిజ్య సంస్థలను బంధు



చేయాలని బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు నమిల కేదారి గౌడ్, మోత్కుపల్లి ప్రవీణ్,దాచేపల్లి రాజు,వస్పరి సుధాకర్, దాచేపల్లి శ్రీను,రాంగల్ల శ్రీను,మూల పోచయ్య,చిమ్మి సత్యనారాయణ,ఉచింతల నరేష్,కొక్కొండ సిద్దులు, గవ్వల సిద్దేశ్వర్,సిహెచ్ లక్ష్మణ్,రాజు, కాకల్ల నవీన్,ఇరేని శ్రీధర్, అరేనీ నవీన్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్వర్తిలో బీసీ నాయకుల ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతం

వలిగొండ అక్టోబర్ 18 (నిజం చెపుతాం)
స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ బీసీలకు అమలు చేయాలని రాష్ట్ర బీసీ ఐక్యవేదిక పిలుపుమేరకు మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో పార్టీలకు అతీతంగా బీసీ నాయకులు నైతికంగా మద్దతు తెలియజేశారు. రాష్ట్ర బందులో భాగంగా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల (సెంటర్), ప్రాథమిక (హరిజనవాడ) పాఠశాలలు బందు పాటించాలని ప్రధానోపాధ్యాయులకు మెమోరండం అందజేస్తూ బందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ బందు కార్యక్రమంలో ఉక్కుర్తి స్వామి, కలుకూరి చంద్రయ్య, చెవ్వ వెంకటేశం, నానమాల ఉప్పలయ్య, గుండు శేఖర్, పరకాల ముత్యాలు, బత్తెపు శేఖర్, చెముడాల నర్సింగ్, బత్తపు అంజయ్య, మల్లం కిష్టయ్య, పిట్టల కుమార్, మల్లం నరేష్, గుర్రాల రాములు, గుణగంటి రాములు, మారబోయిన పరశురాములు, కలుకూరి శంకరయ్య, బైరు సైదులు, ఎడవల్లి నరసింహ, బత్తెపు శ్రీను, పరకాల దశరథ, వెంకటేశం, మహేష్, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.







# బిజెపి పార్టీలో చేరిక

మునుగోడు అక్టోబర్ 18 (నిజం న్యూస్): మునుగోడు మండలం కల్వొల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త యంపల్ల రవి బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షుడు కొత్త శంకర్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, బిజెపి మండల నాయకులు బీసం కృష్ణ, జక్కల సందీప్ తదితరులు పాల్గొన్నారు...



# భూదాన్ పోచంపల్లిలో బీసీ బంద్ విజయవంతం

భూదాన్ పోచంపల్లి,అక్టోబర్18 :నిజం చెపుతాం (మహేష్) :-స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో బీసీ సంఘాలు శనివారం తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బంద్ భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో విజయవంతమైంది. ఈ బంద్‌కు అధికార కాంగ్రెస్ సహా అన్ని రాజకీయ పార్టీలు, పలు ప్రజా సంఘాలు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాయి.స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా హైకోర్టు ఇచ్చిన స్టేకు నిరసనగా బీసీ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ బంద్‌కు కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం, వంటి ప్రధాన రాజకీయ పార్టీలన్నీ మద్దతు ప్రకటించాయి. బీసీ జేఏసీ నాయకులతో పాటు ఆయా అన్ని పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు బంద్‌లో చురుగ్గా పాల్గొన్నారు. బీసీలకు 42 శాతం



రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.వారు బీసీల రాజకీయ ప్రాధాన్యం, సమాన హక్కుల కోసం నినాదాలు చేశారు.బీసీ మేరకు అత్యవసర సేవలు మినహా విద్యా సంస్థలు, వ్యాపార వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి బంద్‌కు సహకరించాయి. ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం కావడంతో ప్రయాణికులకు కొంత అసౌకర్యం కలిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, అన్ని కుల సంఘల నాయకులు ధర్నాలో పాల్గొన్నారు..

# డిండి మండల కేంద్రములోఅఖిల పక్ష రాజకీయ బిసి బందు విజయవంతం






**- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లను కల్పించుటకు పార్లమెంటులో బిల్లులి ఆమోదించాలి...**
**- డిండి మండల అఖిలపక్ష రాజకీయ పార్టీల డిమాండ్**

డిండి అక్టోబర్ 18, నిజం చెపుతాం:డిండి మండల కేంద్రంలో అఖిలపక్ష పార్టీల మరియు బీసీ రాజకీయ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రాష్ట్ర బంద్ కార్యక్రమంలో భాగంగా డిండి మండలంలో సంపూర్ణ రాష్ట్ర బంధు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు గడ్డమీది సాయి అధ్యక్షత నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ...42 శాతం బీసీ రిజర్వేషన్ల కు పార్లమెంటులో చట్ట భద్రత కల్పించి బిల్లు ఆమోదించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది అని కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి అమలు చేయాలని బీసీలంతా ఐక్యతతో ఉండి రిజర్వేషన్లు అమలు అయ్యేవరకు పోరాటం నిర్వహించాలని వారు అన్నారు. రిజర్వేషన్లు కల్పించకపోవడంతో బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగాఎదగలేకపోతున్నారని రాష్ట్రంలో 56శాతం బీసీలు ఉంటే 42శాతం రిజర్వేషన్లు మాత్రమే అమలు చేయాలని కోరుతున్నామని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్ రాష్ట్రపతికి పంపిస్తున్న నెలలు గడుస్తున్న ఆలస్యం చేస్తుందని అన్నారు.రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకపక్షంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సూచించినప్పటికీ గవర్నర్ ఎందుకు అమలు చేయలేకపోతున్నారని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పట్టణ అధ్యక్షులు గిరామోని శ్రీను, కమ్యూనిస్టు మండల కార్యదర్శి కనకచారి, బొల్లె శైలేష్, కాంగ్రెస్ పార్టీ మండల మైనారిటి అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్, బి. ఆర్. ఎస్ పట్టణ యూత్ అధ్యక్షులు మహమ్మద్ రషీద్, మండల బి. ఆర్. యస్ వి అధ్యక్షులు గుర్రం సురేష్, పున్నం లింగమయ్య, కాంగ్రెస్ మండల నాయకులు పోలా వెంకటేష్,అబ్దుల్ కలీమ్, గుర్రం రాములు,బాధమోని శ్రీనివాస్ గౌడ్, మేకల కాశన్న, నూకం వెంకటేష్, పొలం లక్ష్మణ్, పోషాలు, సాలయ్య, ద్రోణచారి, బి. ఆర్ యస్ మండల నాయకులు పీర్ మహమ్మద్, జంతుక రేణు, అంకాలు, రాజు, మేడమని నిరంజన్, ఐలేషా చారి, బాసీద్, కమ్యూనిస్టు పార్టీ నాయకులు సాగర్ గోవర్ధన్ మరియు కాసుల సంతోష్,ఎ ఐ వై ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై కాలయాపన చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**-బిఆర్ఎస్**

వలిగొండ అక్టోబర్ 18 (నిజం చెపుతాం)మండల కేంద్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర బిసి సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పైళ్ళ శేఖర్ రెడ్డి ఆదేశానుసారం బీసీ సంఘాలకు మద్దతుగా శనివారం వలిగొండ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దొంగ నాటకాలు ఆడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చే అధికారం ఉన్నా ఇవ్వకుండా కాలయాపన చేస్తూ బీసీ ప్రజలను మోసం చేస్తున్న బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈనాటి బీసీ బందును దృష్టిలో ఉంచుకొని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని,



లేనియెడల రాష్ట్రంలోని బీసీలంతా ఏకమై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు ఒత్తిడి తెస్తామని హెచ్చరించారు. ఈ బందులో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా ఇసుక అక్రమ రవాణా

సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్18,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగులు వంకలు నిండుగా ప్రవహించి కాలువలలో ఇసుక మేటలు ఏర్పడ్డాయి.ఇదే అదునుగా చూసి పలువురు ట్రాక్టర్ల యజమానులు దొంగచాటుగా కాలువలలో ఇసుకను అక్రమ రవాణా చేస్తూ డబ్బులను దండుకుంటున్నారు.ఇదేమిటని గ్రామస్తులు ప్రశ్నించగా ఊరిలో పలుకుబడి గల వ్యక్తులు మాకు తెలుసు,మాకు అండగా ఉంటున్నారని అని వారి పేర్లను బద్నాము చేస్తున్నారని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ అక్రమ ఇసుక రవాణా వల్ల భారీ వర్షాలకు వాగులు సరైన మార్గంలో వెళ్లకుండా పంట పొలాల నుండి,ప్రవహిస్తూ అపారమైన ఆస్తి నష్టాన్ని కలిగిస్తున్నాయి.వెంటనే సంబంధిత అధికారులు ఇసుక



అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలని,ఇసుకను రవాణా చేసే ట్రాక్టర్ యజమానుల పేర్లు,వారి పూర్తి వివరాలను పత్రిక ముఖంగా త్వరలో వెల్లడిస్తామని గ్రామ ప్రజలు తెలియజేశారు.

# చౌటుప్పల్‌లో బీసీ బంద్ విజయవంతం

చౌటుప్పల్,అక్టోబర్18(నిజం చెపుతాం):స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ముఖ్యమైన డిమాండ్‌తో బీసీ సంఘాలు శనివారం తలపెట్టిన రాష్ట్రవ్యాప్త "బిసి బంద్"చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో విజయవంతమైంది.ఈ బంద్‌కు అధికార కాంగ్రెస్ పార్టీ తో సహా అన్ని రాజకీయ పార్టీలు,పలు ప్రజా సంఘాలు,కుల సంఘాలు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాయి.స్థానిక సంస్థల్లో బీసీ లకు 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా హైకోర్టు ఇచ్చిన స్టేకు నిరసనగా బీసీ జేఏసీ ఈ బంద్‌కు పిలుపునివ్వడం తెలిసిందే,ఈ బంద్‌కు అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్,బిజెపి సీపీఐ,సీపీఎం వంటి ప్రధాన రాజకీయ పార్టీలన్నీ మద్దతు ప్రకటించాయి. బీసీ జేఏసీ నాయకులతో పాటు ఆయా అన్ని పార్టీల ముఖ్య నాయకులు,కార్యకర్తలు ఈ బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొన్నారు.ఈ బందు కార్యక్రమంలో ముందుగా మున్సిపాలిటీ కేంద్రం వలిగొండ రోడ్డు చౌరస్తాలో గల డాక్టర్.బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులార్పించారు.అక్కడి నుండి జాతీయ రహదారి 65పైబీసీ జేఏసి ఆద్వర్యం ర్యాలీగా నడుచుకుంటూ పట్టణ కేంద్రంలో గల మహనీయుల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులార్పించారు.అనంతరం స్థానిక బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారి పై బైటయించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.వారు బీసీల రాజకీయ ప్రాధాన్యం,సమాన హక్కుల కోసం



మేమెంతో మాకంతే అంటూ నినాదాలు చేశారు.ఈ బందులోవిద్యా సంస్థలు,వ్యాపార వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి బంద్‌కు సహకరించాయి.ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం కావడంతో ప్రయాణికులకు కొంత అసౌకర్యం కలిగింది.అత్యవసర సేవలైన హాస్పిటళ్లు,మెడికల్ శాపులు మరియు నిత్యావసర దుకాణాలకు ఈ బందులో మినహాయింపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా నాయకులు,మండల స్థాయి నాయకులు,అన్ని కుల సంఘల నాయకులు ధర్నాలో పాల్గొన్నారు.




Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## విద్యార్థులకు స్టడీ కుర్చీలు అందజేసిన అడ్వకేట్ గుంటి నరహరి

ఆత్మకూర్(ఎం) అక్టోబర్ 18(నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదోవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ కుర్చీలు అదజేసిన అడ్వకేట్ గుంటి నరహరి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి మన పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు వెంకట్ నర్సయ్య,విజయ్ కుమార్ రెడ్డి, త్యాగరాజచరి,శేఖర్,నాగమల్లు,రవీందర్,ఎండి శామీమ్,సమీనా బేగం విజయ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 42 శాతం రిజర్వేషన్లపై బీసీల ధర్నా

### - మునుగోడు మండల అఖిలపక్ష రాజకీయ పార్టీల డిమాండ్

మునుగోడు అక్టోబర్ 18 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలో అఖిలపక్ష పార్టీల మరియు బీసీ రాజకీయ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రాష్ట్ర బంద్ కార్యక్రమంలో భాగంగా మండలంలో సంపూర్ణ రాష్ట్ర బంధు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ కుల సంఘాలు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, టిడిపి, డిఎస్.పి, నాయకులు రోడ్డుపై బైఠాయించి బందు పాటించారు. విద్య సంస్థలు ముందుగానే సెలవులు ప్రకటించారు. సందర్భంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ..42 శాతం బీసీ రిజర్వేషన్ల కు పార్లమెంటులో చట్ట భద్రత కల్పించి బిల్లు ఆమోదించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది అని కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి అమలు చేయాలని బీసీలంతా ఐక్యతతో ఉండి రిజర్వేషన్లు అమలు అయ్యేవరకు పోరాటం నిర్వహించాలని వారు అన్నారు. రిజర్వేషన్లు కల్పించకపోవడంతో బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగలేకపోతున్నారని రాష్ట్రంలో 56శాతం బీసీలు ఉంటే 42శాతం రిజర్వేషన్లు మాత్రమే అమలు చేయాలని కోరుతున్నామని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్ రాష్ట్రపతికి పంపిస్తున్న నెలలు గడుస్తున్న ఆలస్యం చేస్తుందని అన్నారు.రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకపక్షంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సూచించినప్పటికీ గవర్నర్ ఎందుకు అమలు చేయలేకపోతున్నారని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, యువత విద్యార్థిని, విద్యార్థులు, గ్రామాలకు సంబంధించినటువంటి నాయకులు తదితరులు ధర్నాలో పాల్గొన్నారు...



## 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం జరుగుతున్న బంద్ లో పాల్గొని మన విద్యాసంస్థలను బంద్

### - పి.డి.ఎస్.యూ

భద్రాచలం అక్టోబర్ 18(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:42 శాతం బీసీ రిజర్వేషన్‌లను అమలు చేయాలని ఈరోజు రాష్ట్రవ్యాప్త బంద్ నేపథ్యంలో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వడంలో మాకు ఎలాంటి అభ్యంతరం లేదంటూ అందుకు సంపూర్ణ మద్దతు ఇస్తూ మద్దతునిస్తు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) బంద్ కార్యక్రమంలో పాల్గొనడమే కాకుండా పట్టణంలోని పలు విద్యాసంస్థలని బంద్ చేపించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి విజయ్, జె గణేష్ లు మాట్లాడుతూనినాదాలు తప్ప విధానాలు లేని పాలక పార్టీలు ప్రజలను కేవలం ఓటర్లుగా భావిస్తూ ఎన్నికల్లో తమ గెలుపోవటములను అంచనాలు వేసుకుంటూ పరిమితి లేని వాగ్దానాలతో పాలక పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయి.అందులో భాగంగానే రాజ్యాంగాన్ని, సుప్రీంకోర్టు తీర్పులను కాదని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చింది. బీసీల పట్ల అన్ని పాలక పార్టీలు తమ మద్దతును ప్రకటిస్తున్నప్పటికీ న్యాయస్థానాల్లో మాత్రం బీసీలకు తిరస్కరణ ఎదురవుతున్న పరిస్థితి ఉంది. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ల పట్ల చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని అందుచేతనే బీసీలకు న్యాయం జరగట్లేదు. తక్షణమే 42 శాతం రిజర్వేషన్ల కొరకు ప్రజా మద్దతులను గమనించి బీసీ బిల్లుపై గవర్నర్ సంతకం చేయాలని ప్రభుత్వాలు తమ చిత్తశుద్ధి చాటుకోవాలని లేనిపక్షంలో 42 శాతం రిజర్వేషన్లు కొరకు జరిగే ప్రజా ఉద్యమంలో పి.డి.ఎస్.యూ భాగస్వామిగా పాల్గొంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు చరణ్.యశ్వంత్.రామ్ చరణ్. కె ప్రమీల పి సరోజిని కేశవర్ధన్ నవ్య తదితరులు పాల్గొన్నారు.




## మాడ్గుల మండలంలో బంధు ప్రశాంతం

మాడ్గుల అక్టోబర్ 18 (నిజం చెపుతాం): రాష్ట్రంలో బీసీ సంఘాల పిలుపుమేరకు శనివారం రాష్ట్ర బంధులో భాగంగా మాడ్గుల మండల కేంద్రంతో పాటు,ఇర్విన్,బ్రాహ్మణపల్లి, ఆర్కపల్లి, కొల్కులపల్లి,నాగిళ్ళ, అప్పారెడ్డిపల్లి,ఆవురుపల్లి, కలకొండ,దొడ్లపహడ్ వీటితోపాటు తదితర గ్రామాలలో బిఆర్ఎస్,బిజెపి నాయకులు దుకాణ సముదాయాలను,ప్రభుత్వ పాఠశాలలను,ప్రభుత్వ కార్యాలయాలను బందు చేసి నిరసన వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా బందులో కాంగ్రెస్ నాయకులు ఇర్విన్ తో పాటు ఒకటి రెండు గ్రామాలు మినహా ఏ గ్రామాలలో బందులో పాల్గొనలేదు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏమిరెడ్డి జైపాల్ రెడ్డి మండల కేంద్రంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పగడాల రవి,పిఎసిఎస్ డైరెక్టర్ కళ్ళు రాజ వర్ధన్ రెడ్డి,మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్,మాజీ సర్పంచులు అంబాల జంగయ్య గౌడ్,యాదిరెడ్డి, కృష్ణారెడ్డి,సీనియర్ నాయకులు గౌని లాలయ్య గౌడ్,మాజీ ఎంపిటిసి గ్యార (వెంకటయ్య)చంటిబాబు, కోరుకోరు తిరుపతయ్య, బక్కయ్య యాదవ్,యువజన సంఘాల నాయకులు అనిల్, దివ్యాంగుల జిల్లా నాయకులు గౌని రమేష్ గౌడ్,బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెద్ద యాదవ్,ఎరుకలి కాటం గౌడ్, మధు బీసీ సంఘాల నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.




## రోడ్లు కావాలి వేసిన తర్వాత పాడు చేయాలి

శేరిలింగంపల్లి, అక్టోబర్ 18 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం బాపు నగర్ లో 20 రోజుల క్రితమే వేసిన రోడ్లో ఇష్టం సారంగా భవనాలు నిర్మిస్తున్న యజమానులు రోడ్డుపై, కంకర ఇసుక వేసి భ్రష్టు పట్టిస్తున్నారని అక్కడున్న స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉదయం సమయంలో పాఠశాలకి కళాశాలకి ఉద్యోగాలకి వెళ్లే వారికి తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వాళ్ళ భాషలో వ్యక్తం చేశారు. బాపునగర్ లో ఉన్న నాయకులు, వార్డ్ మెంబర్లు కొద్దిగా దీన్ని గమనించి ఇంకెక్కడ ఎటువంటి పనులు చేయకుండా ఆపుతారని మనవి చేసుకుంటున్నాము. ఇకనైనా జిహెచ్ఎంసి అధికారులు దృష్టి పెట్టి వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆశిస్తున్నారు.





## బీసీ బంద్ విజయవంతం,బీసీ (జె.ఏ.సి)






యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: అక్టోబర్ 18(నిజం చెపుతాం)బీసీ రిజర్వేషన్లకు తెలంగాణ ఉన్న వర్గాలపై పోరాటం నిరంతరంగా చేయాల్సిన అవసరం ఉందని వివిధ పార్టీల బీసీ నాయకులు అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా బిసి సమన్వయకర్త మెరుగు మధు,మాటూరి అశోక్ ఆధ్వర్యంలో బీసీ జేఏసీ బంద్ సందర్భంగాబిజెపి,కాంగ్రెస్,టిఆర్ఎస్,సిపిఐ,సిపిఎం బీఎస్పీ దళిత సంఘాలు,మైనార్టీ సంఘాలు,బంద్ లో పాల్గొని విజయవంతం చేశారు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గొట్టిపాముల బాబురావుకార్యక్రమానికి హాజరైన ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బీసీలందరు సహకారంతో రిజర్వేషన్లు సాధించుకోవాల్సిన బాధ్యత మన సమాజం పైన ఉందని తెలిపారు. జిల్లా బిజెపి అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ...న్యాయపరమైన చిక్కులు తరుగుతే బీసీ సమాజానికి రిజర్వేషన్లు అదే అవకాశం ఉందని చెప్పారు. సంక్షేమ శాఖ మరియు ఫైనాన్సు కమిషన్ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి మాట్లాడుతూ రిజర్వేషన్ సాధించేవరకు తీసుకురా ఐక్యంగా నిలవాలి అన్నారు.బిఆర్ఎస్ నాయకులు పెంట నరసింహ,అధీకం లక్ష్మీనారాయణ గౌడ్,మాట్లాడుతూ... కేంద్రం రాష్ట్రంలలో అధికార పార్టీ నాయకులకు బిసి రిజర్వేషన్ పై చిత్తశుద్ధి ఉండాలని అన్నారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి.ఇమ్రాన్ మాట్లాడుతూ...బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేక%శీ%గా పనిచేస్తున్న వారందరినీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అవేస్ చిస్థి,పోత్నక్ ప్రమోద్ కుమార్,సుర్వి శ్రీనివాస్ గౌడ్,దేవరకొండ నరసింహాచారి,బర్రె జహంగీర్,పోతంశెట్టి వెంకటేశ్వర్లు,మాయ దశరథ,కూర వెంకటేష్,రత్నపురం బలరాం,ఏవి కిరణ్, ఏశాల అశోక్,ఎనబోయిన ఆంజనేయులు,బీసీ సంఘాల ప్రతినిధులు కొత్త నరసింహస్వామి,సభను కారు వెంకటేష్,చిక్క ప్రభాకర్,పద్మశాలి సంఘం చిక్క వెంకటేశం,కుమ్మరి సంఘం నాయకులు దరిపల్లి ప్రవీణ్ కుమార్,ఒడ్రంగి సంఘం చిన్నోజు నరేంద్ర చారి,స్వర్ణకార సంఘం ఇటికాలా దేవేంద్ర స్వామి,బీఎస్పీ బట్టు రామచంద్రయ్య,బండారు రవివర్ధన్,బెండ శ్రీకాంత్,ఆటో జాక్ నాయకులు గోపరాజు గణేష్,గొర్ల లక్ష్మణ్,శ్యామల శోభన్ బాబు,కొంచెం విజయ్,ఎమ్మార్పీఎస్ నాయకులు దేవేందర్,దుబ్బ రామకృష్ణ,మహేందర్,బిజెపి ఓబీసీ నాయకులు పట్నం కపిల్,మేడి కోటేష్,రమేష్ కోటి,పుట్ట రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బురుగడ్డ గ్రామములో బీసీలు 42 శాతం సాధించేవరకు పోరాటం చేయాలి

హుజూర్నగర్ మండలం అక్టోబర్ 18 నిజం చెపుతాం న్యూస్ రూరల్

హుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో బీసీలు నిర్వహించిన బందుకు అన్ని పార్టీ నాయకులు సంపూర్ణ మద్దతు పలికారు ఈ కార్యక్రమంలో మండల బీసీ సంఘం అధ్యక్షులు యరగాని గురవయ్య గౌడ్ మాట్లాడుతూబూరుగడ్డ గ్రామ శాఖ అధ్యక్షులు యరగాని భిక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ బందుకు సిపిఐ కాంగ్రెస్ బిఆర్ఎస్ అన్ని పార్టీలు మద్దతు పలికిరాయి పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయం దుకాణాలను అందరూ సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ బందుకు సహకరించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే విధంగా బీజేపీ పార్టీ చొరవ తీసుకొని పార్లమెంటులో బిల్ పాస్ చేసి జీవో నెంబర్ 9 లో చర్చి బీసీలకు న్యాయం చేయాలని వారు కోరినారు అలా చేయల పక్షంలో బీసీలు రాజ్యాంగబద్ధంగా 42 శాతం రిజర్వేషన్ సంపాదించే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యరగాని సైదులు మాసారం గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు బత్తిని వీరబాబు హుజూర్నగర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవులు నరేందర్ ఆటో యూనియన్ సర్పంచ్ బెల్లంకొండ గురవయ్య భక్తిని సర్వయ్య సోమపంగు మట్టపల్లి ప్రజలు బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగినది



## భద్రాచలంలో బీసీ రిజర్వేషన్ల కోసం బంద్ విజయవంతం - బీజేపీ

భద్రాచలం,అక్టోబర్ 18(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలో బీసీ ఐక్యవేదిక పిలుపుతో జరిగిన రాష్ట్ర బంద్‌లో భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు చురుకుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజా ధర్మా రావు మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల విషయంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ఉద్దేశమే లేదని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పారదర్శకంగా, ట్రిపుల్ టెస్ట్ ప్రమాణాల ప్రకారం ఇవ్వాలని నిపుణులు సూచించినా ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా జీవోల పేరుతో కాలయాపన చేస్తోందని చెప్పారు.ప్రభుత్వమే తన అనుచరుల ద్వారా కేసులు వేసి హైకోర్టు నిర్ణయాలను నిలిపివేయించుకుని, ఇప్పుడు న్యాయస్థానాల పేరుతో తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని కుంజా ధర్మా రావు విమర్శించారు.ఇప్పటికైనా ప్రజలు, ప్రతిపక్ష పార్టీలు కళ్ళు తెరచి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల విషయంలో పాటిస్తున్న ద్వంద్వ విధానాలను ప్రజా పోరాటంతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బీసీ సమాజం ఐక్యంగా ముందుకు వచ్చి ప్రభుత్వ నిర్లక్ష్యానికి బుద్ధి చెప్పినందుకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు నిడదవోలు నాగబాబు, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, ములిశెట్టి రామ్మోహన్ రావు, పీసీ కేశవ్, బోడ సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, జిల్లా కార్యదర్శి అన్నెం హరీష్, మండల ఉపాధ్యక్షులు అల్లాడి వెంకట సుబ్బారావు, ముత్యాల చంద్రశేఖర్, దురుసోజు పాండురంగ చారి, రామాచారి, కనసాని శ్రీనివాస్, గార్లపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బి సి రాష్ట్ర బందుకు సంపూర్ణ మద్దతు...

### -అనిల్ కుమార్ యాదవ్.

శేరిలింగంపల్లి, అక్టోబర్ 18 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం శేరిలింగంపల్లి నియోజకవర్గం లో స్థానిక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ ముఖ్య నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి చేపట్టిన తెలంగాణ రాష్ట్ర బీసీ బందు కార్యక్రమంలో అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, బీసీలకు న్యాయం చేయాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈరోజు అక్టోబర్ 18న బీసీ జేఏసీ పిలుపునిచ్చిన బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతిస్తుంది. బీసీల పట్ల నిజమైన చిత్త శుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ. తెలంగాణలో బీసీలు విద్య,ఉద్యోగ ,ఉపాధి మరియు రాజకీయాలలో (స్థానిక సంస్థల ఎన్నికల్లో) బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలనే కృతనిశ్చయంతో , దృఢ సంకల్పంతో బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించే దిశగా ప్రయత్నిస్తుంది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీలో బీసీ బిల్లు మరియు ఆర్డినెన్స్ ను ప్రవేశపెడితే బీజేపీ ,భారస పార్టీలు మద్దతు ఇచ్చినట్లే ఇచ్చి కోర్టులో నాటకమాడి స్థానిక ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్ రాకుండ అడ్డుకుని,బీసీలను మోసం చేసిన బీసీ ద్రోహులు ఈ బీజేపీ,భారస పార్టీలు. రాష్ట్రంలో బీజేపీకి 8 ఎంపీలు (ఇద్దరు కేంద్ర మంత్రులతో )సహా ఉండి ఏంటి ఉపయోగం. సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర బీజేపీ సర్కార్ మెడలు వంచి బీసీ బిల్లును ఆమోదింపజేసి చట్టం ద్వారా 9 వ షెడ్యూల్లో చేర్చడానికి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తే సహకరించాల్సిన బీజేపీ,భారస పార్టీలు మొహం చాటేశాయి. బీజేపీ,భారస పార్టీలు ద్వంద్వ వైఖరిని అవలంబిస్తూ బీసీలకు ద్రోహం చేస్తున్నాయి. తెలంగాణాలో పూర్తి స్థాయిలో సమగ్ర కులగణన చేసి బీసీలకు న్యాయం చేసిందే కాంగ్రెస్ పార్టీ. బీసీ ప్రధాని, బీసీ ఉపరాష్ట్రపతి,బీసీ కేంద్ర మంత్రులు ఉన్నారు అని గొప్పలు చెప్పుకునే కేంద్ర బీజేపీ పార్టీ,నిజంగా బీసీలపట్ల చిత్త శుద్ధి ఉంటే బీసీల సంక్షేమం కోసం దేశ వ్యాప్తంగా కులగణన చేసి బీసీలకు న్యాయం చేకూర్చే దిశగా పనిచేయాలి అని డిమాండ్ చేశారు, ఇట్టి కార్యక్రమంలో బిసి ముఖ్య నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# నారాయణపేట జిల్లా బంద్ విజయవంతం.బీసీ సంఘాలకు మద్దతుగా విద్యార్థి సంఘాలు

నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 ( నిజం చెపుతాం) బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బంద్ లో భాగంగా,నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం కేంద్రంలో సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్, కాంగ్రెస్,సిపిఎం,బిఆర్ఎస్,పిడి ఎస్ యు , పి వై ఎల్, బి ఎస్ పి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రవేట్ స్కూల్ ప్రభుత్వ పాఠశాలలు బ్యాంకులను మూసివేసి బందు పాటించాలని కోరడమైనది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా కోశాధికారి బి.మహేష్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వమే అమలు చేయాలని దీంట్లో నిర్లక్ష్యం బిజెపి కేంద్ర ప్రభుత్వం ఉందని అన్నారు, ప్రజలను అయోమయానికి గురి చేయడానికి నేటి బంద్ లో బిజెపి పాల్గొనడం కూడా విడ్డూరంగా ఉందని అన్నారు, ఇప్పటి ఇప్పటికైనా తెలంగాణలోని ఇద్దరు కేంద్ర మంత్రులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎంపీలు కేంద్రంతో మాట్లాడి బీసీ రిజర్వేషన్లు సాధించాలని ఆయన వారిని డిమాండ్ చేశారు, లేకపోతే



భవిష్యత్తులో జరిగే బీసీలకు 42 రిజర్వేషన్ల కోసం ఉద్యమాలను అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఉద్యమాలన్ని చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు మాజీ జిల్లా నాయకులు గుజరాత్ అలీ, పి వై ఎల్ జిల్లా నాయకుడు గణేష్ పి డి ఎస్ యు మండల్ నాయకులు రాజశేఖర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్లో బీసీ బంద్ విజయవంతం






### - బీసీ రిజర్వేషన్లు పాల్గొన్న అన్ని పార్టీల నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 18 నిజం చెబుతాం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పై రింగ్ రోడ్డులో అన్ని పార్టీల నాయకులు కలిసి బందు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ బందులు విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో నెర్ధం భాస్కర్ గౌడ్ అంబటి జగదీష్ బన్నాల ప్రవీణ్ సత్యరాజ్ గౌడ్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మహంకాళి లక్ష్మణ్ రావుల బాలకృష్ణ గౌడ్ రెడ్డి గారు దేవేందర్ రెడ్డి కార్తీక్ గోన శ్రీకాంత్ గడ్డం సాయి కిరణ్ గంధం నాగేశ్వరరావు గడ్డం సాయికిరణ్ ఎల్లా చారి దేవసాని బాలచందర్ తెలంగాణ సంపత్ జెల్లీ మోహన్ కొంపల్లి రవీందర్ పిట్టల నరేష్ పుప్పాల వెంకటేశ్వర్లు రామరాజు యాదవ్ సంఘీ స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ముమ్మర ప్రచారఓ

### - బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 18 నిజం చెపుతాం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని యూసుఫ్ గూడా డివిజన్ పరిధిలోని కృష్ణనగర్ కాలనీలో మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి డివిజనల్ అధ్యక్షులు రాజు తో కలిసి ప్రచారాన్ని ప్రారంభించిన ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపియాలని స్థానిక రాష్ట్ర నాయకులు డివిజన్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో గత 11 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించిన 11 లక్షల కోట్ల రూపాయలు నిధులతో అనేక అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు తీసుకోవడం గురించి ఓటర్లకు వివరిస్తూ అదే



సందర్భంలో పేద కుటుంబాలకు ఉచిత రేషన్ బియ్యం,బస్తీ దవాఖానా,ఆయుష్మాన్ భారత్ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తున్న బిజెపి పార్టీని గెలిపించి ధర్మం వైపు నిలబడాలని ప్రజలని కోరడం జరిగింది..ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మహిళలు బూత్ అధ్యక్షులు మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# విష్ణుపురి కాలనీలో శాశ్వత ఆధార్ కేంద్రం ప్రారంభం






### - ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 18 నిజం చెపుతాం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17 వ డివిజన్ విష్ణుపురి కాలనీ రోడ్డు నెంబర్ 23 లో నూతనంగా ఏర్పాటు చేసిన శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. యజమాని వెంకటేష్ ఆహ్వానం మేరకు, ఈ కార్యక్రమానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్.వి. ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి ముఖ్య అతిథిగా హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ప్రజలకు ఆధార్ సేవలు సులభంగా అందుబాటులోకి రావడం చాలా సంతోషకరం. ఆధార్ కార్డు ఇప్పుడు ప్రతి పౌరుడికి అత్యవసరమైన పత్రం. ప్రజలందరూ ఈ ఆధార్ నమోదు కేంద్రమును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ అమర్నాథ్, సోమలింగం, సత్యనారాయణ, యజమాని వెంకటేష్ కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు, బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిజామాబాద- కానిస్టేబుల్ ప్రమోద్ అంత్యక్రియల్లో ఐజీపీ, సీపీ





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18 (నిజం చెపుతాం):- అధికార లాంఛనాలతో అంతిమయాత్ర నిర్వహణ. %అ%నిజామాబాద్‌లో హత్యకు గురైన సీసీఎస్ కానిస్టేబుల్ ఈ. ప్రమోద్ చివరి యాత్ర పోలీస్ శాఖ లాంఛనాల మధ్య శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నార్త్ తెలంగాణ ఐజీపీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, మరియు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ప్రమోద్ మృతదేహాన్ని టౌన్ 3 పరిధిలోని న్యూ బ్యాంక్ కాలనీలో అంత్యక్రియల స్థలానికి తీసుకువెళ్లి, పోలీసులు గార్డ్ ఆఫ్ ఆనర్ సమర్పించారు. అధికార లాంఛనాల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో వందలాది మంది ప్రజలు, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొని కన్నీటి నివాళులు అర్పించారు.అనంతరం ఐజీపీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి ప్రమోద్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. "ప్రమోద్ తన విధి నిర్వర్తనలో వీరమరణం పొందాడు. ప్రమోద్ త్యాగం పోలీస్ శాఖకు గౌరవాన్ని తెచ్చింది," అని ఐజీపీ అన్నారు.అంత్యక్రియలలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) బస్వారెడ్డి, డీసీపీ (ఎ.ఆర్) రామచంద్రరావు, ఆర్మూర్, బోధన్, ట్రాఫిక్, సీటీసీ, సీసీఎస్ ఏసీపీలు, నగర సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, పోలీస్ వెల్ఫేర్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ పి. సాయి చైతన్య మాట్లాడుతూ %-% "ప్రమోద్ వంటి కర్తవ్యనిష్ఠులైన పోలీసు సిబ్బంది త్యాగాన్ని ఎప్పటికీ మర్చిపోలేము అని అతని సేవలను గుర్తుంచుకుంటాం" అన్నారు.

# బీసీ రిజర్వేషన్లకు వికలాంగుల సంఘం మద్దతు





అక్టోబర్ 18 (నిర్మల్ జిల్లా ప్రతినిధినిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలో బీసీ బంద్ పిలుపు మేరకు, తెలంగాణ దివ్యాంగుల పురన వాస ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు కూడా ఈ డిమాండ్‌కు



మద్దతు తెలిపారు.నిర్మల్ పట్టణంలో దివ్యాంగుల నాయకత్వంలో బంద్ కార్యక్రమం చేపట్టి, ర్యాలీ నిర్వహించారు. స్థానిక షాపులు, బస్సులు, వ్యాపార సంస్థలు బంద్‌లో భాగంగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సట్టి సాయన్న, జిల్లా అధ్యక్షులు తెనుగొండ ముత్యం, ప్రధాన కార్యదర్శి కె. భగవాన్, కోశాధికారి టీ. భూమేష్, సముద్రల సత్యనారాయణ రాజకీయ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్‌లో బీసీ రిజర్వేషన్ల బంద్

### - కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పరమేశ్వర్ రెడ్డి పిలుపు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 18 నిజం చెపుతాం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.సిఎం రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కట్టుబడి ఇదే అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేయించి హై కోర్టు సుప్రీంకోర్టు వరకు కొట్లాడుతున్నారని గుర్తు చేశారు.ఇదే డిమాండ్ పై రాష్ట్ర బంద్ లో ఉప్పల్ నియోజకవర్గం లోని అన్ని



డివిజన్ల పరిధిలో అధ్యక్షుల ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతం చేశారు ఈ కార్యక్రమం లొ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్థిక శాఖ ఆదేశాలు ప్రతి ఒక్క ఉద్యోగి ఐఎఫ్ఎంఐఎస్ చేసుకోవాలి

అక్టోబర్ 18 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) రాష్ట్ర ఆర్థిక శాఖ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ,ఖజానా శాఖ నుండి వేతనాలు తీసుకుంటున్న ప్రతి ఒక్క ఉద్యోగి ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ లోని హెచ్ఆర్ మాడ్యూల్ లో ప్రతి ఒక్క ఉద్యోగి తన ఆధార్ కార్డు నెంబర్ ను



అదేవిధంగా మొబైల్ నెంబర్ ను అప్డేట్ చేసుకోవాలి .ఈ వివరాలను పూర్తి చేసుకున్న తర్వాతనే అక్టోబర్ నెలకి సంబంధించిన వేతనాల బిల్లును ప్రాసెస్ చేసుకోవాలి .ఒకవేళ పై వివరాలను నమోదు చేసుకోకపోతే డి డి వో లకు అక్టోబర్ నెలకు సంబంధించిన వేతనాల బిల్లులు ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ పోర్టల్ లో ఓపెన్ కాదు. కాబట్టి జిల్లాలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి వివరాలను డీడీవోలు కచ్చితంగా నమోదు చేసుకోవాలి. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను అప్డేట్ చేసుకోకపోతే వారికి అక్టోబర్ నెలకి సంబంధించిన వేతనాలు మంజూరు కావు . అదేవిధంగా పై వివరాలను అప్డేట్ చేసుకున్న తర్వాత వాటి పూర్తి వివరాలను వేతనాల బిల్లుకు డిడిఓ లు ధ్రువీకరిస్తూ బిల్లుతో పాటు జతపరచాలని జిల్లా ఖజానా శాఖ అధికారి సరోజ ఒక ప్రకటనలో తెలియజేశారు .

# కోదాడలో కదం తొక్కిన బీసీలు

### - కోదాడలో బీసీ బంద్ విజయవంతం

కోదాడ, అక్టోబర్ 18 ( నిజం చెపుతాం )బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ల న్యాయమైన వాటా కోసం చేపట్టిన బంద్ శనివారం కోదాడలో విజయవంతమైంది. బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు కోదాడలో కాంగ్రెస్, బిజెపి, భారత రాష్ట్ర సమితి, సిపిఐ, సిపిఎం,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, గిరిజన,మైనార్టీ, విద్యార్థి ప్రజా సంఘాల నాయకులు




పెద్ద ఎత్తున రోడ్డుపైకి తరలివచ్చి షాపులను బందు చేయించి ధర్నా నిర్వహించారు. సమాజంలో 60 శాతం ఉన్న బీసీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మినమేషాలు లెక్కబెట్టకుండా రాజ్యాంగంలో తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి బీసీలకు న్యాయం చేయాలన్నారు. ధర్నా కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేంతవరకు కేంద్ర

### - రాష్ట్ర ప్రభుత్వాలపై ఎమ్మార్పీఎస్ నీడల వెంటాడుతుంది.

### - ఆరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు

ఆదిలాబాద్ అక్టోబర్ 18,(నిజం చెపుతాం):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జేఏసీ జాతీయ కన్వీనర్, కో కన్వీనర్లు ఆర్ కృష్ణయ్య జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర వ్యాప్త బాంద్ కు పిలుపునిచ్చినటువంటి నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ .. సంపూర్ణంగా బంద్ లో భాగస్వామ్యం కావాలని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది, అందులో భాగంగా ఈరోజు అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా మరియు జిల్లా కేంద్రంలో బిసి సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, చిక్కల దత్తు, కలల శ్రీనివాస్ గార్ల ఆధ్వర్యంలో కొనసాగుతున్న బంద్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ శ్రేణులు పాల్గొని మద్దతు తెలిపి బంద్ లో భాగస్వామ్యం అవుతూ సంపూర్ణంగా శాంతియుతంగా బంద్ విజయవంతం కోసం బీసీ సంఘాల నాయకులతో మమేకమై ఆయన



మాట్లాడుతూ.. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, వామపక్షాలు, సంపూర్ణంగా మద్దతు తెలిపిన కూడా సమస్య పరిష్కారం కాకపోవడానికి కారణమేందో ఈ యొక్క పార్టీలు తెలపాలని ఆయన ప్రశ్నించారు? 56% జనాభా కలిగిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం అభినందనీయమని, అదేవిధంగా బిజెపి పార్టీ కేంద్రంలో అధికారంలో ఉండి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చొరవ చూపే బాధ్యత తీసుకోవాలని గుర్తు చేస్తున్నాం.

# బదిలీ కొరకు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల కోసం ప్రత్యేక నెంబర్ డీఈవో

అక్టోబర్ 18 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం ) బదిలీ కోరు ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక సహాయక నంబర్ ప్రకటింపు 18 :జీ.ఓ. 317 ప్రకారం స్థానిక కేడర్ మార్పులతో తమ స్వస్థల జిల్లాకు దూరంగా పనిచేస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక సహాయక నంబర్ 9000906181 ను అందుబాటులో ఉంచినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డి భోజన్న తెలిపారు.బదిలీ కోసం ఆన్లైన్ దరఖాస్తు చేసుకునే సమయంలో సాంకేతిక సమస్యలు ఎదురైతే, ఉపాధ్యాయులు ఈ నంబర్ ద్వారా సహాయం పొందవచ్చని ఆయన సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వులలో పేర్కొన్న పాత నంబర్‌కు బదులుగా ఈ కొత్త నంబర్‌ను వినియోగించుకోవాలని ఆయన స్పష్టంచేశారు.

# అక్టోబర్ 22 న, జాబ్ మేళా నిర్వహణ..

**- జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్**

రామగుండం అక్టోబర్ 18,( నిజం న్యూస్) జిల్లాలోని నిరుద్యోగ యువతి,యువకులకు బ్రహ్మోత్సవ ఇండస్ట్రీస్ సంస్థ గర్రెపల్లి, భూపతిపూర్, సుల్తానాబాద్,పెద్దపల్లి లో ఉద్యోగాలు కల్పించుటకు అక్టోబర్ 22 న,బుధవారం రోజున రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో.. జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.బ్రహ్మోస్ ఇండస్ట్రీస్ సంస్థ పెద్దపల్లి జిల్లాలో మిషన్ ఆపరేటర్,సూపర్వైజర్, ప్రొడక్షన్ ఇంచార్జ్,మిషన్ లేబర్,క్లర్క్,ఆఫీస్ స్టాఫ్, మొత్తం14 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, మిషన్ ఆపరేటర్, సూపర్వైజర్,ప్రొడక్షన్ ఇంచార్జ్ పోస్టులకు పదవ తరగతి,ఐటిఐ, డిప్లమా చేసినవారు, క్లర్క్ అండ్ ఆఫీస్ స్టాఫ్ పోస్టులకు డిగ్రీ, డిప్లమా,ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని,వీరి వయస్సు18-35 లోపు ఉండాలని,తెలిపారు.ఆసక్తి ఉన్నవారు అక్టోబర్ 22 న ఉదయం11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో రూమ్ నెంబర్.225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని,మరిన్ని వివరాలకు సెల్. 9652853295, 8985336947, 8121262441ఫోన్ నెంబర్ లో నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# బీసీ రిజర్వేషన్ల నిర్వీర్యానికి కుట్ర

**- అంబేద్కర్ ఆశయాలను కాలరాస్తున్న పాలకులు**
**- జీవో 143 137 ఉల్లంఘనపై ఆగ్రహం**
**- క్షమాపణ చెప్పి కేసు ఉపసంహరించుకోవాలి: ఎల్లుల సంతోష్ కుమార్ డిమాండ్**

తలమడుగు అక్టోబర్ 18 ( నిజం చెపుతాం ప్రతినిధి ): దేశ జనాభాలో సుమారు 56 శాతానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతుల కులాల హక్కులను హరించి వారి సామాజిక న్యాయ పోరాటాన్ని అణచివేసేందుకు జరుగుతున్న కుట్రలను సవిధాన్ బచావో దేశ్ బచావో బీసీ ఐక్య సంఘర్షణ సమితి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ఎల్లుల సంతోష్ కుమార్ తీవ్రంగా ఖండించారు భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు సామాజిక న్యాయ సూత్రాలకు వ్యతిరేకంగా దేశ పాలకులు ఉన్నత న్యాయస్థానం కలిసి వ్యవహరిస్తున్నాయని ఆయన మండిపడ్డారు అంబేద్కర్ కల్పించిన ఆర్టికల్ 340 ఉద్దేశం ఒక్కటే జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా వారిని సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా బలోపేతం చేయడం దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ ఆర్టికల్ అమలుకు అడ్డుకట్ట వేస్తూ బీసీలకు దక్కాల్సిన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను నిరాకరించడం రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను కాలరాయడమే పాలకవర్గాలు దీన్ని ఆసరాగా తీసుకుని 56 శాతం బీసీలకు ఉద్దేశపూర్వకంగా అన్యాయం చేస్తున్నాయి ఈ చర్య పూర్తిగా బీసీల రిజర్వేషన్ల హక్కులను నిర్వీర్యం చేయడానికే దాని ఉద్యేశ్యం అని ఎల్లుల సంతోష్ కుమార్ తీవ్రంగా ఆరోపించారు బీసీ రిజర్వేషన్లకు అడ్డుగా నిలిచిన కుట్రపూరిత కేసును వెంటనే బేషరతుగా ఉపసంహరించుకోవాలి రాష్ట్రంలో ఉన్న 56% బీసీల హక్కులను హరించేందుకు అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు గాను రెడ్డి జాగృతి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలి జీవో 9తో పాటు జీవో 143 (ఎ) మరియు జీవో 137 ల స్ఫూర్తికి అనుగుణంగా బీసీ రిజర్వేషన్లను వెంటనే అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి ఈ అగ్రకుల ఆధిపత్య కుట్రలకు వ్యతిరేకంగా బీసీలు, ఎస్సీలు ఎస్టీలు మైనార్టీలు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు తక్షణమే స్పందించకపోతే బీసీల హక్కుల కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎల్లుల సంతోష్ కుమార్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సవిదన్ బచావో దేశ్ బచావో గౌరవ అధ్యక్షులు గంగారాం బోరెకర్ ఉపాధ్యక్షులు సుదర్శన్ మునేశ్వర్ అమన్ ఫండేషన్ అధ్యక్షులు అర్ఫాత్ ఖాన్ సామజిక కార్యకర్త జాహిర్ మహమ్మద్ ఖాన్ ఆడెపు మధు బొంపెల్లి శ్యామ్ మేడి రాము కర్నెవార్ శేఖర్ గంగపుత్ర సంఘం మండల అధ్యక్షులు అలుగొంటి శ్రీనివాస్ భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా ప్రధానకార్యదర్శి దయానంద్ పొటపోడే తదితరులు పాల్గొన్నారు



# పటాకుల వల్ల కలిగే కాలుష్యం నియంత్రణకు సహకరించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



రామగుండం అక్టోబర్ 18,(నిజం న్యూస్)జిల్లాలోని ప్రజలు దీపావళి పండుగ సందర్భంగా పటాకులను నిర్విరామంగా వాడకుండా, ప్రభుత్వం,తెలంగాణ పర్యావరణ నియంత్రణ మండలి (టీజీ పిసిబి) సూచించిన విధంగా మాత్రమే వినియోగిస్తూ కాలుష్యం నియంత్రణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తాజా నివేదిక ప్రకారం,2024లో పటాకులు వాడే దీపావళి రోజున,కాలుష్యం సాధారణ ప్రమాణాల కంటే అధికంగా ఉన్నాయి.దీని వల్ల ప్రజారోగ్యం పై దుష్ప్రభావాలు పడే అవకాశముందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వం విధించిన పరిమిత సమయాల్లో (రాత్రి 8:00 నుంచి,10:00 వరకు)మాత్రమే పటాకులు ఉపయోగించాలని, హాస్పిటల్స్, పాఠశాలలు,ఇతర శాంతి ప్రాంతాల్లో పటాకులు వాడటం పూర్తిగా నిషేధించబడిందని అన్నారు.ప్రజలందరూ శ్రద్ధగా వ్యవహరించి,పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బిసిల పట్ల బిజెపి బిఆర్ఎస్ పార్టీల కపట ప్రేమ






**- రామగుండం ఎమ్మెల్యే**

రామగుండం అక్టోబర్, 18,( నిజం న్యూస్)రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ గోదావరిఖని చౌరస్తా వద్ద నిర్వహించిన తెలంగాణ బీసీ బంద్ కార్యక్రమంలో.. పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో.. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కూడా.. పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ...బీసీలకు విద్య,ఉద్యోగ రాజకీయ రంగంలో.. అవకాశాలు పెరగాలని, బీసీ కుల గణన నిర్వహించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని,మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ నినాదంగా.. పెట్టుకుందని చెప్పారు. 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసి గవర్నర్ ఆముదానికి పంపితే,తగిన స్పందన రాలేదని తెలిపారు.ఈ విషయంలో..కేంద్రంపై ఒత్తిడి తెచ్చేదెందుకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వేలాది మందితో ధర్నా నిర్వహించినప్పటికీ కేంద్రం నుండి,ఫలితం శూన్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్ల పెంపు పట్ల ఇష్టం లేదన్నారు.రాష్ట్రానికి సంబంధించిన ఎనిమిది మంది ఎంపీలు ఇందులో.. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ బిల్లు ఆముదానికి గవర్నర్ను ఒప్పించలేకపోతున్నారని తెలిపారు.బిజెపి తీరు ఇలా ఉండగా,గతంలో స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు 23 శాతానికి బిఆర్ఎస్ పార్టీ దక్కించిందని,ప్రస్తుతం ఈ రెండు పార్టీలు బీసీల పట్ల చూపుతున్న కపట ప్రేమను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ఈ అన్యాయానికి నిరసనగా.. రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు పిలుపునిచ్చిన తెలంగాణ బీసీ బంద్ ను కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నదని తెలిపారు.ఈ బంద్ కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు,వివిధ విభాగల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

# బీసీలను మోసం చేసిన బీజేపీ సర్కార్



**- 42% బీసీ రిజర్వేషన్ల సాధనకోసం రాజ్యాంగ సవరణ చేయాలి**
**- నేటి బంద్ విజయవంతం**
**- సిపిఐ మండల కార్యదర్శి తండ సందీప్ డిమాండ్**

మహబూబాబాద్, అక్టోబర్, 18, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్) శనివారం రోజు ముడుపుగల్ గ్రామంలో బీసీలకు 42% రిజర్వేషన్స్ కల్పించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించి మహబూబాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి తండ సందీప్ మాట్లాడుతూ...తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బీసీ బందుకు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ స్వచ్ఛందంగా బంద్ చేయడం జరిగిందని అన్నారు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల ను చట్టభద్దత చేసి జీవో 9 లో చేర్చి చట్ట ప్రకారం చేయాలనీ అన్నారు ఈ రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ లు అధికంగా వున్నారని వారికీ రావలసిన హక్కులను ప్రభుత్వలు గత 40 సంవత్సరాలు గా వారిని రాజకీయాంగా ఆర్థికంగా సామజికంగా అణిచివేతకు గురించేస్తుందని అన్నారు తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పిస్తామని చెప్పి కులగననను నిర్వహించి బీసీలకు 42% రిజర్వేషన్ ను అసంబ్లీ లో బిల్లు ఆమోధించి గవర్నర్ కు పంపితే గవర్నర్ అటు కేంద్ర బీజేపీ సర్కార్ దానిని అడ్డుకొని ఈ రోజు బీసీ లకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు తెలంగాణాలో బీజేపీ కి 8 మంది ఎంపీ లను గెలిపించుకుంటే అందులో ఇద్దరు కేంద్ర మాత్రులయ్యారని అన్నారు వారికి బీసీ లపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో బీసీ బిల్లును ఆమోదింపచేయాలనీ అన్నారు లేని పక్షం లో వారి యొక్క మంత్రి పదవికి ఎంపీ పదవికి తక్షణమే రాజీనామా చేయాలనీ అన్నారు లేదంటే తెలంగాణాలో బీసీ లు వారి ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ రోజు బీసీ పేరు చెప్పుకొని ప్రధాన మంత్రి అయిన మోడీ తెలంగాణాలో బీసీ ఓట్లతో గెలిచినా బీజేపీ ఎంపీ మ్మెల్యేలు బీసీ ద్రోహులుగా మిగిలిపోతారని అన్నారు దేశ వ్యాప్తంగా బీసీ ఏకమై బీజేపీ కి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు బీసీ లకు 42% రిజర్వేషన్ లు సాధించేంతవరకు బీసీ ఉద్యమాలు పోరాటాలను నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు పోలగాని శ్రీనివాస్ తండ సతీష్ ఏడెల్లి కృష్ణ జుజ్జురి గురుస్వామి తండ శ్రీనివాస్ తేజవత్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బంద్ తో..బోసి పోయిన గోదావరిఖని బస్టాండ్

**- ప్రశాంతంగా కొనసాగిన బీసీ బంద్**

రామగుండం అక్టోబర్ 18,( నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బంద్ పిలుపు లో భాగంగా..శనివారం రోజున ఉదయం నాలుగు గంటల నుండి..గోదావరిఖని ఆర్టీసీ డిపోలో కార్మికులు సంపూర్ణంగా బంద్ చేపట్టారు.ఆర్టీసీ బస్సులు నడపకుండా.. స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నారు.తెలంగాణ బీసీ బందులో భాగంగా,ఆటోలో ప్రయాణికులు వారి వారి గమ్యస్థానాలను చేరుకుంటున్నారు. అందులో భాగంగా..గోదావరిఖని బస్టాండ్ నిర్మానుషంగా.. బోసిపోయి,ప్రశాంత వాతావరణంలో కనిపించింది.ఎటు చూసినా,ప్రయాణికులు లేకుండా ఉండిపోయి బీసీ బంద్ వాతావరణం ప్రశాంతంగా కొనసాగింది. నిత్యం వేలాది ప్రయాణికులతో.. కళ,కళలాడే గోదావరిఖని బస్టాండ్,నేడు నిర్మానుషంగా ఉండిపోయింది.



# బీసీలకు నిజమైన ద్రోహి బీజేపీ యే




**- వామపక్షాల ఆధ్వర్యంలో బంధు సంపూర్ణం**
**- బీసీల రిజర్వేషన్ల కోసం బీజేపీపై పోరాడుదాం బందు అనంతరం సభలో వాము పక్ష నేతలు బి విజయ సారథి సాదుల శ్రీనివాస్ గౌని ఐలయ్య చిన్న చంద్రన్న బండపల్లి వెంకటేశ్వర్లు**

మహబూబాబాద్, అక్టోబర్, 18,టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్) శనివారం రోజు వామపక్షాల ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బందు విజయవంతం చేయడం జరిగింది ఈ సందర్భంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో 100 బైక్ లతో పట్టణ మొత్తం కలియతిరిగి షాపులు బంద్ చేయించడం జరిగింది ఈ సందర్భంగా బ్యాంకులు పాఠశాలలు కళాశాలలు బందు చేయించడం జరిగింది . ఈ సందర్భంగా మానుకోట వ్యాపారస్తులు అందరు కూడా బందుకు సంపూర్ణంగా మద్దతు తెలిపి స్వచ్ఛందంగా పాల్గొనడం జరిగింది అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథులుగా హాజరైన వామపక్ష పార్టీల నేతలు బి విజయసారథి సాదుల శ్రీనివాస్ గౌని ఐలయ్య చిన్న చంద్రన్న బండపల్లి వెంకటేశ్వర్లు మండల వెంకన్న లు మాట్లాడుతూ బీసీలకు నిజమైన ద్రోహి బిజెపి అన్నారు రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి పంపినా కూడా ఇంతవరకు 42 శాతం రిజర్వేషన్లు చేయకుండా కపట ప్రేమ బిజెపి కురిపిస్తుందన్నారు బిజెపి కోర్టులోనే బంతి పెట్టుకుని ఈరోజు బందులో పాల్గొని బీసీలకు ఇంకా మోసం చేస్తుంది అన్నారు బిజెపి షెడ్యూల్ నైన్ లో చేర్చి వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు రాష్ట్రంలో 8 మంది ఎమ్మెల్యేలు 8 మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా దున్నపోతు మీద వర్షం పడ్డట్టే బీసీలు రోడ్లపైకి వస్తున్నా కూడా ఇంతవరకు పట్టించుకుంటలేరని ఇప్పటికైనా బిజెపి నిజస్వరూపం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేకపోతే వామపక్షాల ఆధ్వర్యంలో బీసీలను కలుపుకొని రాబోతున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నేతలు బి అజయ్ సారధి రెడ్డి సూర్ణపు సోమయ్య నందగిరి వెంకటేశ్వర్లు పెరుగు కుమార్ దేశ పల్లి నవీన్ ఆకుల రాజు చింతకుంట్ల వెంకన్న సమ్మెట రాజమౌళి బానోత్ సీతారాం లింగ్య నాయక్ వీరవెల్లి రవి వెలుగు శ్రవణ్ ఎండి ఫాతిమా కే దాసు రమేష్ మంద శంకర్ తోట రమేష్ తండా శ్రీనాథ్ దుడ్డేలదుడ్డేల రామ్మూర్తి సామ పాపయ్య రవిచంద్రబోస్ వంకాయలపాటి చిరంజీవి వేణు రాగం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# రామగుండం నియోజకవర్గంలో..బిసి బంద్ విజయవంతం

రామగుండం అక్టోబర్ 18,( నిజం న్యూస్) బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ..బిసి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా..బంద్ పిలుపు ఇవ్వడం జరిగినది.దానిలో భాగంగా..రామగుండం నియోజకవర్గంలో..బిసి ఆధ్వర్యములో అన్నీ రాజకీయ పార్టీలు బిజెపి,కాంగ్రెస్,తెరాస, వివిధ కులసంఘాలతో వర్తక.వాణిజ్య సంఘాలు మరియు,ప్రైవేట్ పాఠశాలలు బంద్ చేయడం జరిగింది.ఈ బిసి బంద్ పార్టీలకు అతీతంగా, విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి సహకరించిన అన్ని వ్యాపార సంఘాలకు, పాత్రికేయ మిత్రులకు, పోలీస్ శాఖ వారికి గోదావరిఖని బిసి సంఘం తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

## బీసీ బంద్‌లి " కార్యక్రమం లో పాల్గొన్నా చైర్పర్సన్ " కోనేటి పుష్పలత నర్సిములు"



జడ్చర్ల అక్టోబర్ 18 (నిజం చెపుతాం)బీసీ రిజర్వేషన్ 42% అమలు చేయాలనీ బీసీ సంఘాలు ప్రకటించిన బంద్ కార్యక్రమంలి లో శనివారం పట్టణ కాంగ్రెస్ నాయకులు చేపట్టిన బైక్ ర్యాలీ లో పాల్గొన్న అనంతరం ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ దగ్గర మాట్లాడుతూ బీసీ ల కు 42% రిజర్వేషన్లు కల్పించటం ద్వారానే వారికీ సామాజిక న్యాయం జరుగుతుంది అని అన్నారుఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ పార్టీ , బీసీ, ఎస్సీ, ఎస్టి మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## బీసీ బంద్ సంపూర్ణం బీసీ జేఏసీ కన్వీనర్ బూరుగుపల్లి కృష్ణయాదవ్




జడ్చర్ల అక్టోబర్ 18 (నిజం చెపుతాం)చట్టభద్దత తో కూడిన రిజర్వేషన్ లను అమలు చేశాకే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ కన్వీనర్ బూరుగుపల్లి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో బీసీ కుల, సంఘాలు, బీజేపీ,బి ఆర్ ఎస్, సిపిఐ, సీపీఐ ఎం, పార్టీల నాయకులు తెలంగాణ రాష్ట్ర బంద్ లో భాగంగా జడ్చర్ల పట్టణంలో, కొత్త బస్టాండ్ నుండి,నిమ్మ భావిగడ్డ, పాత బజార్ వరకు బైక్ ర్యాలీ, నిర్వహించారు, కొత్త బస్టాండ్ దగ్గర రాస్తారోకో, నేతాజీ చౌక్ లో మానవహారం, సిగ్నల్ గడ్డ దగ్గర గల రైల్వే బ్రిడ్జి పై రాస్తారోకో కార్యక్రమాలు చేపట్టారు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలల ను, వాణిజ్య వ్యాపార సంస్థలను బంద్ చేయించారు, జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని చె ల్లని జీవోలను జారీ చేసి కోర్టు తీర్పు పేరుతో బీసీలను రాజకీయంగా అణచి వేయాలని చూస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రను బీసీలు తిప్పికొట్టారు అనడానికి నేడు రాష్ట్రవ్యాప్తంగా బందు విజయవంతం కావడమే నిదర్శనమని అన్నారు.కోడ్గల్ యాదయ్య, బాలవర్ధన్ గౌడ్, నడిమింటి శ్రీనివాస్, ప్రణీల్ చందర్,మేనగ శ్రీకాంత్,తెలుగు సత్యయ్య, బాగి కృష్ణయ్య, జహంగీర్,మాజీ సర్పంచ్ రేణుకమ్మ, పిట్టల మురళి, జక్కా చంద్ర మోహన్, పెద్ద అదిరాల రమేష్,శ్రీనివాస్ యాదవ్, వడ్లని శేఖర్ యాదవ్ బొల్లెమోని నిరంజన్, గొడుగు నర్సిములు, విజయ్, ఎమ్మార్పీఎస్ నాయకులు జంగయ్య, దగ్గుల బాలరాజ్,లింగం పేట్ శేఖర్,జహంగీర్ పాషా, కరాటే శ్రీను మాచారం శ్రీనివాస్, వెంకటేష్ తదితరులుపాల్గొన్నారు

## జిల్లా ప్రధాన న్యాయమూర్తితో భేటీ అయిన జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం)అక్టోబర్ 18: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్పర్సన్ సి.హెచ్.రమేష్ బాబుతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్.పి. కిరణ్ ఖరే శనివారం భేటీ అయ్యారు. అండర్ ట్రయల్ ప్రిసెనెర్లు మరియు ఇతర అంశాలపై సమీక్షించారు. న్యాయ, పరిపాలన మరియు రక్షణ పరమైన అంశాలపై కలెక్టర్, ఎస్. పి. లకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ.నాగరాజ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్, సి.ఐ.నరేష్ కుమార్, స్పెషల్ పి.పి.ఎస్.విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- కుమ్మరి కుంట్ల నాగన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కాంపెల్లి శ్రీనివాస్ మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి**



మహబూబాబాద్, అక్టోబర్, 18, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్) శనివారం రోజు మున్సిపల్ కార్మికులతమ సమస్య లు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ టి రాజేశ్వరరావు కు మెమోరాండం ఇవ్వటం జరిగింది అనంతరం దీనిని ఉద్దేశించి కుమ్మరి కుంట్ల నాగన్న కాంపెల్లి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఇపనిని నమ్ముకొని పని చేస్తూ కార్మికులు ఈ మధ్య చనిపోతే వారి కుటుంబలను నెలల తరబడి ఆఫీస్ ల చుట్టూ తిప్పుకోవటం జరుగుతుంది కానీ చివరికి ఆ జి ఓ ను ప్రభుత్వం రద్దు చేసిందని చెప్పడం చాలా బాధాకరమని వారు అన్నారు తక్షణమే ఆదుకొని వారి కుటుంబ సభ్యులకు పని కల్పించాలని లేని యడల పెద్ద ఎత్తున ఆందోళన పోటీ చేస్తామని వారు హెచ్చరించారు కార్మికులకు తక్కువ వేతన ఇచ్చి ఇప్పటికి వెట్టిచాకిరి చేయించుకోవడం జరుగుతా ఉన్నది ప్రభుత్వాలు ఎన్ని మారిన కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది ఇప్పటికైనా మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని కార్మికులని ప్రభుత్వ ఉద్యోగాలు గుర్తించాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అర్హులైన కార్మికులకు ప్రమోషన్స్ కల్పించాలని డ్యూటీలో చనిపోతే వారి కుటుంబంలో ఒకరి ఉద్యోగం తక్షణం ఇవ్వాలని మట్టి ఖర్చుల కింద 30 వేల రూపాయలు ఇవ్వాలని ప్రతి కార్మికుడికి మున్సిపాలిటీ ఇవ్వాల్సిన గ్లౌజులు గాని రైన్ కోట్స్ గాని బూట్లు గాని కొబ్బరి నూనెలు గాని ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ ఈ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని లేనియెడల రేపు రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని వారి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పుచ్చకాయలు ఎల్లయ్య దాసరి మనోహర్ సైదులు పుష్పరాజ్ జగన్ శ్రీకాంత్ జానీ పద్మ ఆవుల వీరన్న మంజుల వెంకన్న రాము ముత్తమ్మ రజిని కుమార్ వెంకన్న ఆకారపు విజయ్ అశోక్ రజిని కుమార్ కాగితం శ్రీను శ్రీధర్ పార్నందకృష్ణ సరూప ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## క్యాంపస్ ఎకోబజార్ కార్యక్రమం

జడ్చర్ల అక్టోబర్ 18, (నిజం చెపుతాం)డా.బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎకోక్లబ్ మరియు భారత పర్యావరణ అటవీ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్స్ సహకారంతో సంయుక్తంగా నిర్వహించిన "క్యాంపస్ ఎకోబజార్" కార్యక్రమం శనివారం నాడు కళాశాల ప్రాంగణంలో విజయవంతంగా %శ్రీ%నిర్వహించబడింది. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర జీవనశైలి మరియు పర్యావరణహిత వ్యాపారాలను ప్రోత్సహించాలనే ముఖ్యోద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టబడింది.ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి మంజుల, ప్రిన్సిపాల్ డా. జి. సుకన్య, వైస్ ప్రిన్సిపాల్ డా. నర్మద, శ్రీనివాసులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా విచ్చేసిన జిల్లా ఎస్పీ శ్రీమతి జానకి, ఐపీఎస్, డీఎస్పీ శ్రీ గిరిబాబు డిటిసి, సీఐ కమలాకర్, మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి మంజులా దేవి తదితర అధికారులు విచ్చేసి వివిధ స్టాల్లను సందర్శించి విద్యార్థుల వినూత్న ఆవిష్కరణలను అభినందించారు.ఈ ఎకోబజార్‌లో మొత్తం 51 స్టాల్లు ఏర్పాటు చేయబడగా, సుమారు 1000 మంది సందర్శకులు పాల్గొన్నారు. గ్రీన్ ఫుడ్ స్టాల్స్, పునర్వినియోగ కళాత్మక నమూనాలు, పునరుత్పాదక శక్తి మోడల్స్, విద్యార్థుల స్టార్టప్‌లు, సంప్రదాయ ఉత్పత్తులు, సాంప్రదాయ పిండి వంటలు, ఫ్యాషన్ మరియు గృహోపకరణ ఉత్పత్తులు తదితర విభాగాలు ఈ కార్యక్రమం ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.ఆదివారం డిగ్రీ కాలేజ్ బొటానికల్ గార్డెన్ దగ్గర జరిగిన ఎకో ఫ్రెండ్లీ ప్రోగ్రామ్ లో ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బట్ట బ్యాగు ల స్టాల్ పెట్టడము జరిగింది. ప్రతి ఒక్కరూ మన వంతు బాధ్యత గా బట్ట బ్యాగు లు వాడాలి పర్యావరణ పరిరక్షణ చేయాలని ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ ఫౌండర్ బాలమని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి జంతు శాస్త్ర ఉపాధ్యాయుడు సదాశివయ్య తదితరులు పాల్గొన్నారు







## రహదారే లేని రహదారి -వర్షం పడితే ప్రజల కష్టాలే కష్టాలు



– పాత మొగ్దంపురం 3వ వార్డు రహదారి దయనీయ స్థితి

నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి అక్టోబర్ 18 నిజం న్యూస్చెన్నారావుపేట మండలంలోని పాత మొగ్దంపురం గ్రామం 3వ వార్డులో నాంపల్లి సంపత్ గారి ఇంటి నుండి నాంపల్లి సదయ్య గారి ఇంటివరకు వెళ్లే రహదారి తీవ్రంగా దెబ్బతిన్నది. స్వల్ప వర్షం పడినా రహదారి మొత్తం బురద మయమై, ప్రజలు నిత్యజీవితంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మట్టి రహదారిగా ఉండటంతో వాహనాలు జారిపడే ప్రమాదం అధికమైందని గ్రామస్థులు తెలిపారు. విద్యార్థులు, వృద్ధులు, గర్భిణీలు వంటి వారు ఈ మార్గంలో ప్రయాణించడానికి భయపడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై గ్రామ ప్రజలు పలుమార్లు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు. రహదారిని తక్షణం మరమ్మతు చేసి, గ్రావెల్ లేదా సిమెంట్ రహదారిగా మార్చాలని అధికారులు, ప్రజాప్రతినిధులను గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.

# బీసీ బందు సంపూర్ణం

తొర్రూర్ టౌన్ అక్టోబర్ 19(నిజం చెప్పుతా) బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలని వాపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేశారు. బీసీ పోరాట సంఘాల రాష్ట్ర బంద్ పిలుపుకు మద్దతుగా తొర్రూర్ నేడు భారీ నిరసన ప్రదర్శన రాస్తారోకో నిర్వహించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి పార్లమెంటు ఆమోదాన్ని తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిల్లుకు చట్టబద్ధత కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంటే ఒక రాష్ట్రంలో బిజెపి పార్టీ బందుకు మద్దతు ఇవ్వడం సిగ్గుచేటు అని అన్నారు. రాజకీయ ద్వంద వైఖరి కాకుండా చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వపై ఉందని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి చేతులు దులుపుకోవడం కాదని రాష్ట్రంలోని అన్ని పార్టీలు కుల సంఘాలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత ఉందన్నారు. బిజెపి కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలు అవకాశవాద వైఖరితో ప్రజలను మోసం చేసే మరోసారి ఓట్ల ద్వారా అధికారం సంపాదించాలని చేస్తున్న కుట్రలను అర్థం చేసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 42% రిజర్వేషన్ను బీసీలకు చట్టబద్ధత యుద్ధ ప్రాతిపదికల కల్పించకపోతే సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని అన్ని కుల సంఘ నాయకులు పిలుపును ఇచ్చారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి రాస్తారోకోలు చేయడం జరిగినది ఇందులో దుంపల సమ్మయ్య ,సగర సోమ హరిప్రసాద్ , సోమశేఖర్ సగర.సాగర బైన రఘుపతి, మరక అరుణ్ సగర ,సోమ మల్లేశం సగర ,మొగిలి మల్లేశం సగర ,బైన అనిల్, సోమ సత్యం సగర, వేముల మురళి సగర, దుంపల వేణు సగర ,సోమ సాంబయ్య సగర , సోమ రాజన్న సగర. కొల్లూరి ఈశ్వర్ సగర. కొల్లూరి శ్రీను. ఈ బీసీ బందులో పాల్గొనడం జరిగింది.



## మండలంలో కొమరం భీమ్ విగ్రహాల ప్రతిష్టాపన కోసం భూమి పూజ.



బయ్యారం:అక్టోబర్.18.(నిజం చెపుతాం)మండలంలో ఆదివాసీ పోరాట హక్కుల సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఆదివాసి ఆరాధ్యుడైన కొమరం భీమ్ విగ్రహాలను స్థాపించేందుకు మిరియాల పెంట, కంబాలపల్లి గ్రామాలలో శనివారం తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి చీమల శివకుమార్ అధ్యక్షతన భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి భూమి పూజ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. అనంతరం మట్టితవ్వి పూలు,పసుపు,కుంకుమ జల్లి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ఆదివాసీ హక్కులు,చట్టాలపై చైతన్యవంతం చేయటానికి గ్రామాల్లో ఆదివాసి ప్రజలందరూ కూడా పార్టీల కతీతంగా ఆదివాసి మహిళలు, విద్యార్థులు,యువకులు,ప్రజలందరూ కూడా ఐక్యంగా నిలబడి కంబాలపల్లి మిర్యాల పెంట గ్రామాల్లో కొమరం భీమ్ విగ్రహ ప్రతిష్టను విజయవంతం చేయుటకు అందరు కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్,మండల నాయకులు అలెం కృష్ణ,మూల మధుకర్ రెడ్డి,చీమల గోపాల్,బొల్లి మన్సూర్,వాసవి నాగేశ్వరరావు,అల్లూరి నరేష్,గుంట కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల అమలు కోసం బయ్యారం మండల వ్యాప్తంగా నిరసనలు.



బయ్యారం:అక్టోబర్.18.(నిజం చెపుతాం)బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బిసి సంఘాల రాష్ట్ర వ్యాప్త బంద్ పిలుపులో భాగంగా శనివారం మహబూబాబాద్ జిల్లా గంధంపల్లి సెంటర్ లో,బయ్యారం మండల కేంద్రంలో కాంగ్రెస్,బిఆర్ఎస్,బీజేపీ,వామపక్ష పార్టీలు,కుల సంఘాల నాయకులు బంద్‌కు మద్దతుగా ఇల్లందు-మహబూబాబాద్ హైవే రోడ్డుపై నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమంలో విద్య,వ్యాపార,వాణిజ్య,అన్ని వర్గాలు బంద్ కు సంపూర్ణంగా మద్దతు తెలిపాయి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో భూక్యా ప్రవీణ్ నాయక్,తుమ్మల శ్రీనివాస్,గంగుల సత్యనారాయణ,నాయిని శ్రీనివాస్,లక్ష్మణ్ నాయక్, రామారావు,కురియాల చంద్రయ్య,ఆకుల వెంకటేశ్వర్లు,నామ బాబురావు,నాయిని శ్రీనివాస్ రెడ్డి,క్రాంతి,రేపాకుల వెంకన్న,నీలారపు సంపత్,కీర్తి ఉదయ్,రామకోటి తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం.




బయ్యారం:అక్టోబర్.18.(నిజం చెపుతాం)తెలంగాణ మార్క్ ఫెడ్ సౌజన్యంతో బయ్యారం మండల కేంద్రంలో స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ స్పెషల్ ఆఫీసర్ కె. ఆదినారాయణ శనివారం ప్రారంభించారు.ఈ సందర్బంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ మొక్కజొన్న పండించిన రైతులకు ప్రభుత్వం క్వింటాకు 2400 రూపాయలు మద్దతు ధర ఇస్తుందని,నాణ్యత ప్రమాణాలు అనుసరించి మొక్కజొన్నలను ఎండబెట్టి పూర్తిగా శుభ్రపరిచి కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని తెలిపారు.అలాగే రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,పంట ధ్రువీకరణ పత్రం తీసుకురావాలని కోరారు.అంతే కాదు రైతులు దళారుల మాయలో పడకుండా కొనుగోలు కేంద్రాలలో పంటను అమ్మి మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రేగళ్ల సురేందర్,తుడుం రాజేష్,గట్ల అనుష, రేగళ్ల గణేష్,ఉప్పరపల్లి వెంకటేష్,రైతులు సత్యం,వెంకన్న,అజయ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నర్సంపేటలో తెలంగాణ బంద్ విజయవంతం

**- బిసి జెఏసి తో కలిసి బంద్ లో పాల్గొన్న బిసి కుల సంఘాలు, ఎమ్మార్పీఎస్, స్వచ్ఛంద సేవా సంస్థలు**
**- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం ఆగదు**
**- ఇది ఆరంభం మాత్రమే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**
**- బీసీ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, జెఏసి చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి అక్టోబర్ 18(నిజం న్యూస్)వరంగల్ జిల్లా తో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బిసి జెఏసి పిలుపునిచ్చిన తెలంగాణ బంద్ ను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కుల సంఘాలు, ఎమ్మార్పీఎస్, స్వచ్ఛంద సేవా సంస్థలు కలిసి బంద్ ను విజయవంతం చేశారని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, బీసీ జేఏసీ చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర బిసి జెఏసి బిసి లు రాష్ట్ర జనాభాలో మేమెంతో మాకంత వాటా ఉండాలనే సంకల్పంతో బిసి హక్కుల సాధనకై బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ తో అమలయ్యే వరకు ఈ పోరాటం ఆగదని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్ తో బీసీల రిజర్వేషన్లను అడ్డుకుంటున్న అగ్రవర్ణాల కుట్రలను ప్రజా క్షేత్రంలో రాజకీయంగా వచ్చే ఎలక్షన్ లలో ఓటుతో బీసీ ల సత్తా ఏమిటో చూపిస్తామని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ తరహాలో రానున్న కాలంలో బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లకు అడ్డు తగిలేవారు ఎంతటి వారైనా సహించేది లేదని ఇకనైనా వారు తమ పద్ధతిని మార్చుకోవాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. బీసీ జేఏసీ ఇచ్చిన తెలంగాణ బంద్ ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దళితరత్న కళ్ళెపెల్లి ప్రణయ్ దీప్, లంబాడి జెఏసి నాయకులు గుగులోతు కిషన్ నాయక్ బీసీ జేఏసీ వైస్ చైర్మన్లు కొల్లూరి లక్ష్మినారాయణ, కడారి సురేష్ యాదవ్, రామగోని సుధాకర్ గౌడ్, పెండ్యాల యాదగిరి, గాండ్లోజు సురేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, జిల్లా కార్యదర్శి కానుగుల కుమారస్వామి, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షుడు గోపగాని నాగరాజు,చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మీ, బీసీ జెఏసి వైస్ చైర్మన్లు చిలువేరు కొమ్మాలు, కందికొండ కుమారస్వామి, గట్ల నాగేశ్వరరావు, ఓర్సు సాంబయ్య, కక్కుర్తి రమేష్ బిసి నాయకులు మచ్చిక రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ రాజకీయ డ్రామా - కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఏమైంది?

**- నర్సంపేట పట్టణ బీజేపీ తీవ్ర విమర్శలు పట్టణ బీజేపీ అధ్యక్షులు గూడూరు సందీప్**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి , అక్టోబర్ 18 నిజం న్యూస్ బీసీ ఐక్యవేదిక పిలుపుతో జరిగిన రాష్ట్ర బంద్‌లో నర్సంపేట పట్టణ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్టణ బీజేపీ అధ్యక్షులు గూడూరు సందీప్ మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల విషయంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని ఆయన అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పారదర్శకంగా, ట్రిపుల్ టెస్ట్ ప్రమాణాల ప్రకారం ఇవ్వాలని నిపుణులు సూచించినా ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా జీవోల పేరుతో కాలయాపన చేస్తోందని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం స్వయంగా తన అనుచరుల ద్వారా కేసులు వేసి, హైకోర్టు తీర్పులను నిలిపివేయించి, ఇప్పుడు న్యాయస్థానాల పేరుతో తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు.“బీసీ రిజర్వేషన్ల గురించి మాట్లాడే అర్హత నర్సంపేట %దీ=రా% పార్టీకి లేదు. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీలకు రిజర్వ్‌గా ఉన్నప్పటికీ, దశాబ్దం కాలంగా ఆ హక్కును నిరాకరించింది. ఇది మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన మోసం,” అని గూడూరు సందీప్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్, సీనియర్ నాయకులు పొనుగోటి రవీంద్ర చారి, ముత్యాల శ్రీనివాస్, గోలి యుగేందర్, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, ఉపాధ్యక్షులు కొంకిస విగ్నేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, తాళ్లపల్లి రాము, పట్టణ ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, బోయిని సుధాకర్, కార్యదర్శులు చేను నరేష్, థోటం నిశాంత్, కేశబోయిన నరేష్, చీకటి శ్రీనివాస్, యువమోర్చా నాయకులు కోమండ్ల సప్తగిరి, చిలువేరు అన్వేష్, తప్పెట్ల సతీష్, చోప్పరి రాజేష్, దామెర ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కు ఎంసిపిఐ( యు) సంపూర్ణ మద్దతు

**- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందే**
**- నర్సంపేట లో ఎంసిపిఐ (యు) నిరసన ర్యాలీ**




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి అక్టోబర్ 18(నిజం న్యూస్)బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఈరోజు బీసీ సామాజిక రాజకీయ పార్టీలు చేపట్టిన తెలంగాణ బందు కు ఎంసిపిఐ (యు) సంపూర్ణ మద్దతు తెలిపింది .ఈరోజు నర్సంపేట లో ఎం సిపిఐ (యు) ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు .ఈ సందర్భంగా ఎంసీపిఐ (యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ ,డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి మాట్లాడుతూ రాజ్యాంగంలోని షెడ్యూల్ 9 లో బీసీ రిజర్వేషన్ అంశాన్ని చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు . రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సమాజమంతా ఏకతాటిపైకి వచ్చి ఐక్య పోరాటాలు చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు అనుమాల రమేష్ , బంగారు ముత్తయ్య అచల మేడిద ప్రమీల ఈర్ల అనుష , మాదాసి రాజు జి అంజి , సుశీల ,శ్రీను , రాములు ఐలమ్మ జన్ను నీల , ప్రమీల పాల్గొన్నారు

# కాకినాడ కలెక్టరేట్‌లో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం..





కాకినాడ, అక్టోబర్ 18 (నిజం ప్రతినిధి): ప్రతినెల 3వ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం కాకినాడ కలెక్టరేట్ జరిగిందని. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ రావు సిబ్బంది అందరితో మానవహారం నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ నెల స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం “స్వచ్ఛమైన గాలి” నినాదంతో నిర్వహించుకోవడం జరిగిందన్నారు. వాయు కాలుష్యం ద్వారా నేడు ప్రజా ఆరోగ్యానికి ఎంతో ముప్పు వాటిల్లుతుందన్నారు. ప్రస్తుతం సమాజంలో వాయు కాలుష్యం మితిమీరిపోయిందని దీనిని తగ్గించేందుకు అధిక పొగను విడుదల చేసే వాహనాలు, ఫ్యాక్టరీలను నియంత్రించడంతో పాటు విరివిగా మొక్కలు నాటాలన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించేందుకు ప్రతి ఒక్కరూ వాయు కాలుష్య నియంత్రణకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వికాస పీడీ కె లచ్చారావు, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... అక్టోబర్ 18..,నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర దివాస్ కార్యక్రమం నిర్వహించారు.ప్రధాని మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం ప్రతీ నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్ర దివాస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ శనివారం క్లీన్ ఎయిర్ థీమ్ గా గుర్తించబడిన కారణంగా కాలుష్యాన్ని, కాలుష్య సంబంధిత ఆరోగ్య సమస్యలను తగ్గించడానికి మొక్కలను నాటడం,నడక, సైక్లింగ్ చేయడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడానికి గ్రామస్థులకు సర్పంచ్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్,సిబ్బంది,గ్రామస్థులు, విద్యార్థులు కలిసి మొక్కలను నాటారు.అనంతరం గ్రామ వీధులలో సైకిల్ ర్యాలీ చేసి మెయిన్ రోడ్డులో మానవహారం నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ కార్ ఫ్రీ, బైక్ ఫ్రీ డేస్ లను ఎంచుకొని సైక్లింగ్,నడకను ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలుగా ఎంచుకోవాలని గ్రామస్థులకు సూచించారు.ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటి మెరుగైన పచ్చదనం మెరుగైన ఆరోగ్యాన్ని పొందాలని,వాయు కాలుష్యం యొక్క ప్రభావాలు వాటి నివారణ చర్యలపై సర్పంచ్ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సభ్యులు చోడిశెట్టి వీరభద్రరావు,పంచాయతీ కార్యదర్శి సబ్బెళ్ల ప్రసాద్ రెడ్డి, వి.ఆర్.ఓ.నరహరశెట్టిసత్తిబాబు,గ్రామస్థులు,గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు,డ్వాక్రా మహిళలు, సచివాలయం, ఎం.జి.ఎన్.ఆర్.జి.ఎస్, రెవిన్యూ,ఆరోగ్య సిబ్బంది,హసన్ బాద ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యను మించిన ఆయుధం మరొకటి లేదు -వాసంశెట్టి సత్యం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కాజులూరు)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో..అక్టోబర్ 18.. నిజం చెపుతాం న్యూస్ విద్యను మించిన ఆయుధం మరొకటి లేదని, మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతూ అత్యున్నత స్థాయికి చేరుకోవాలని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పిలుపునిచ్చారు. రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఐసిడిఎస్ సిడిపిఓ వివి వరహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ బాలికా దినోత్సవం ముగింపు, 8 వ రాష్ట్రీయ పోషణ మాసం ముగింపు సభలో సత్యం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్త్రీ లేనిదే జననం లేదని.. కుటుంబాన్ని చక్కదిద్దడంలో మహిళలు పోషించే పాత్ర వర్ణించలేనిదన్నారు. మహిళలు ఓర్పు, సహనంకు మారుపేరని, అట్టి స్త్రీ మూర్తిలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. బాలికలు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణిస్తుండడం శుభపరిణామం అన్నారు. దేశంలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహిళలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అలాగే తల్లి/తండ్రి లేని 125 మంది నిరుపేద విద్యార్థులను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా దత్తత తీసుకొని వారికి ఉద్యోగం వచ్చేవరకు చదివిస్తున్నామన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సహకారంతో అనారోగ్యంతో బాధపడే వారికి కార్పొరేట్ ఆసుపత్రిలో సైతం వైద్యం అందేలా కృషి చేస్తున్నామన్నారు. ఆరోగ్యపు అలవాట్లు, జీవనశైలి అలవరచుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం పొందవచ్చునన్నారు. రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ రాజు మాట్లాడుతూ బాలికలు పోషకాహారం తీసుకుని శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని అన్నారు. కలలు కనండి వాటిని సహకారం చేసుకోండి అనే మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం మాటలను స్మరణకు తెచ్చుకుని, ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాని సాధనకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిష్వంతరాయ్, ఎంపీడీవో రాంబాబులు మాట్లాడుతూ మహిళలు నింగి నుంచి నేల వరకు ఎదిగి దేశాన్ని పాలించే స్థాయికి ఎదగడం ఆనందకరమన్నారు. దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ము, సునీత విలియమ్స్, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, సిడిపిఓ వరాహ లక్ష్మి, ఇతర అతిధులచే ఘనంగా శ్రీమంతం చేశారు. చీరలు, స్వీట్ లు, గాజులు,పళ్ళు అందించి నిండు మనసుతో దీవించారు. అనంతరం బాల్య వివాహాలు నిషేధం తదితర అంశాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన వారికి ముఖ్యఅతిథి వాసంశెట్టి సత్యం, కమిషనర్ రాజు, ఎంపీడీవో రాంబాబు, ఎ ఎం సి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, సిడిపిఓ వరాహ లక్ష్మి తదితరుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ బాబు, అన్యం శ్రీరామ్, మేడిశెట్టి సూర్యనారాయణ, ఐసిడిఎస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాకాలో జరుగుతున్న అవినీతకి అడ్డుకట్ట లేదా...?






నిజం పత్రిక స్పెషల్ బ్యూరో (కాకినాడ జిల్లా):దేవాదాయ శాఖలో ఉన్నత అధికారులు ఎంత మందివున్నా, క్రిందిస్తాయి అధికారుల చేతివాటం కాన వస్తుంది. దీనికి ఉదాహరణగా కాకినాడ మెయిన్ రోడ్డు “చందన బ్రదర్స్” ఎదురుగా సుమారు నాలుగేళ్లుగా లీజు చెల్లించకుండా ఒక వ్యక్తి తన ఇష్టా రాజ్యంగా షాపును నడుపుతుంటే, అధికారులు ఇప్పుడు కళ్ళు తెరుచుకొన్నారు. వివరాలలోకి వెళితే దేవదాయ శాఖకు చెందిన షాపులో వ్యాపారం చేస్తున్న ఓ మాజీ 35 వార్డు కార్పొరేటర్ కు చెందిన శ్రీ రామా ఆప్టికల్స్ కళ్ళజోళ్ళు దుకాణాన్ని సీజ్ చేసిన దేవాదాయశాఖ అధికారులు సీజ్ చేశారు. ఇంకా పూర్తి సమాచారం. దేవాదాయ అధికారుల దాడులు ఆమ్యామ్యా మత్తులో జోగుతున్నాయని, దేవాదాయ శాఖకు చెందిన ఇంకా ఆక్రమిత స్థలాలు కొకల్లలు గా వున్నాయని, వాటికి ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపించిందని, ఇప్పటికైనా దేవాదాయ శాఖను పర్యవేక్షణ చేస్తున్న మంత్రి మేల్కొని,ఆ శాఖకు పునరుజ్జీవ్వం కల్పించాలని పలువురు హిందుత్వ వాదులు, పలువురు ప్రజలు కోరుకుంటున్నారు.

# మోడరన్ విద్యాసంస్థలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. అక్టోబర్ 18..నిజం చెపుతాం న్యూస్.. రామచంద్రపురం పట్టణం మోడరన్ విద్యాసంస్థలలో శనివారం మునిసిపల్ కమీషనర్ కె. వి. ఆర్. రాజు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.... పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాబోయే తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందజేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ.... స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ పాలపర్తి శ్వేతా మధు, మాజీ కౌన్సిలర్ అల్లం శ్రీనివాస్,డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు, ఇంటర్ ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహొత్సవాలకు రావాల్సిందిగా సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కడప అమీన్ పీర్ దర్గాలో జరగనున్న వార్షిక ఉర్సు మహొత్సవాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం అందింది. దర్గా పీఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ ఆరిఫుల్లా హుస్సేనీ నేడు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవాలకు రావాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఉర్సు వేడుకల ఆహ్వాన పత్రికను సీఎం చంద్రబాబుకు అందజేశారు. వచ్చే నెల (నవంబర్) 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు వారు ముఖ్యమంత్రికి వివరించారు.

# బాలిక విద్యకు కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం-సీనియర్ నేత వాసంశెట్టి సత్యం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో..అక్టోబర్ 18.. నిజం చెపుతాం న్యూస్.. నేటి ఆధునిక ప్రపంచంలో స్త్రీ అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని, అలాగే బాలికా విద్యకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రామచంద్రపురంలో శనివారం డాక్టర్ చెలికాని రామారావు స్మారక భవనంలో ఐసిడిఎస్ సిడిపిఓ వివి వరహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ బాలిక దినోత్సవం ముగింపు, 8 వ రాష్ట్రీయ పోషణ మాసం ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలిత అంతర్జాతీయ బాలిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ..స్త్రీ లేనిదే సృష్టి లేదని, కుటుంబాన్ని చక్కదిద్దడంలో మహిళలు పోషించే పాత్ర వర్ణించలేనిదన్నారు. భూదేవి అంత ఓర్పు, సహనం కలిగిన స్త్రీ మూర్తిలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. బాలికలు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణిస్తుండడం శుభపరిణామం అన్నారు. దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ము, అంతరిక్ష యానం చేసిన సునీత విలియమ్స్ లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తల్లి/ తండ్రి లేని 125 మంది విద్యార్థులను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా దత్తత తీసుకొని వారికి ఉద్యోగం వచ్చేవరకు చదివిస్తున్నామన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సహకారంతో అనారోగ్యంతో బాధపడే వారికి కార్పొరేట్ ఆసుపత్రిలో సైతం వైద్యం అందేలా కృషి చేస్తున్నామన్నారు. ఆరోగ్యపు అలవాట్లు, జీవనశైలి అలవరచుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం పొందవచ్చునన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ కె. వి. ఆర్. రాజు... మాట్లాడుతూ బాలికలు పోషకాహారం తీసుకుని శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని అన్నారు. విద్యను మించిన ఆయుధం మరొకటి లేదని, ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాని సాధనకు కృషి చేయాలని సూచించారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిష్వంతరాయ్ మాట్లాడుతూ మహిళలు నింగి నుంచి నేల వరకు దేశాన్ని పాలించే స్థాయికి ఎదగడం ఆనందకరమన్నారు. అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సీమంత కార్యక్రమం నిర్వహించారు.సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలైన 10 మంది మహిళలను ఆ ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా ఘనంగా సీమంతం చేశారు. చీరలు, గాజులు,పళ్ళు అందించి నిండు మనసుతో దీవించారు. అనంతరం బాల్య వివాహాలు నిషేధం తదితర అంశాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన వారికి ముఖ్యఅతిథి వాసంశెట్టి సత్యం, చైర్ పర్సన్ శ్రీదేవి, కమిషనర్ రాజు, సిడిపిఓ వరాహ లక్ష్మి తదితరుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవెల్లి శివ, మేడిశెట్టి సూర్యనారాయణ, చందమామ వాసు,కంచుమర్తి బాబురావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ కప్ హాకీ ఇండియా ఛాంపియన్షిప్ 2026




కాకినాడ, అక్టోబర్ 18 (నిజం ప్రతినిధి): ఫస్ట్ కోకనాడ గోల్డ్ కప్ హాకీ ఇండియా ఛాంపియన్షిప్ 2026, కొకనాడ కోస్టల్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడానికి సమ్మతి తెలియజేస్తూ హాకీ ఇండియా ఆర్డర్స్ పంపించింది ఈ సందర్భంగా కాకినాడ కోస్టల్ స్పోర్ట్స్ లో ఫౌండర్ రవిచంద్ర గారు జిల్లా క్రీడా అధికారి శ్రీనివాస్ కుమార్ మరియు క్లబ్ ట్రెజరర్ జిల్లా కలెక్టర్ షగిలి షణ్మోహన్ ని కలిసి బ్రోచర్ని సమర్పించడం జరిగింది ఈ పోటీలు ఫిబ్రవరి 4 నుండి 14వ తేదీ వరకు జరుగుతాయని తెలియజేయడం జరిగింది ఈ పోటీల్లో 12 పురుషుల టీములు ఆరు మహిళల టీంలు పాల్గొనబోతున్నాయి ఈ పోటీల్లో పాల్గొనబోతున్న క్రీడాకారులందరూ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని వారి యొక్క డిపార్ట్మెంట్లో తరఫున కాకినాడలో జరగబోవు గోల్డ్ కప్ పోటీల్లో పాల్గొంటారు. గోల్డ్ కప్ పోటీలు కాకినాడ లో ఇదే ప్రథమం కాబోతుంది అన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి- ఎమ్మెల్యే నానాజీ





కాకినాడ, అక్టోబర్ 18 (నిజం ప్రతినిధి): భావి భారత సుందర నిర్మాణమే ధ్యేయంగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అంగన్వాడీ కేంద్రాలలో దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ పేర్కొన్నారు. రమణయ్యపేట కమ్యూనిటీ హాలులో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల వారోత్సవాలలో భాగంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా బలవర్ధకమైన పౌష్టికాహారం అందించడం ద్వారా శిశు మరణాలు తగ్గాయన్నారు. తల్లుల పోషణ స్థాయి మెరుగు పడటంతో తక్కువ బరువుతో పుట్టే పిల్లల సంఖ్య కూడా బాగా తగ్గిందన్నారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే పిల్లలు కూడా ఆరోగ్యంగా పుడతారన్నారు. ఆరు ఏళ్లలోపు బాలల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు బాల్యవివాహాలు జరగకుండా నిరోధించాలన్నారు. అదేవిధంగా కౌమారదశ బాలికలకు కూడా ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. బాలికల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అనేక పథకాలను అమలు చేస్తుందని నానాజీ తెలిపారు. తొలితగా బాలికలచే ర్యాలీ జరిగింది. సిడిపిఓ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. సమావేశం అనంతరం అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకుని జరిగిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. సిడిపిఓ సిహెచ్ లక్ష్మి, ఎంపీడీవో పసుపులేటి సతీష్ ,మండల పరిషత్ అధ్యక్షురాలు నందిపాటి అనంతలక్ష్మి త్రిమూర్తులు, బిజెపి నాయకులు రంబాల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్, జిల్లా బాలల సంక్షేమ అధికారి సిహెచ్ వెంకట్రావు బాలికలనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పుల్లా శ్రీరాములు, తాటికాయల వీరబాబు, కేవీవి బాలాజీ, రాయుడు అనిల్ ,సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో బాలికలు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నల్లమిల్లి హవా





**- పాలనలో అభివృద్ధి దిశగా దూసుకుపోతున్న పెదరాయవరం**

నిజం పత్రిక స్పెషల్ బ్యూగడచిన 16 నెలల కాలంలో పెదరాయవరం గ్రామానికి రూ 48 లక్షల నిధులు మంజూరు చేయించి 14 రోడ్లను అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేశారని గ్రామస్తులు పేర్కొన్నారు.2014 -:19 హయాంలో పెదరాయవరం గ్రామానికి అభివృద్ధి అంటే ఏమిటో చూపించిన ఆయన చూపించారని వారు పేర్కొన్నారు.గడచిన ఐదేళ్లగా అభివృద్ధి కనుమరుగు అయ్యిందని వారు చెపుతూ ఆయా గ్రామ అభివృద్ధి పై వారు వివరించారు.2024 లో తిరిగి యంఎల్ ఏ నల్లమిల్లి అధికారం చేపట్టడంతో మరోసారి పెదరాయవరం గ్రామానికి మహర్దశ పట్టుకొని అభివృద్ధి వెలుగులు చిమ్ముతున్నాయని గ్రామస్తులు హర్ష ద్వానాలు తెలిపారు.రూ 48 లక్షలతో 14 రోడ్లను అభివృద్ధిపరచడమే కాకుండా రూ 60 లక్షలతో వాటర్ హెడ్ ట్యాంక్ %ఆ% పైపులైన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన నల్లమిల్లిరానున్న రోజులలో గ్రామంలో మిగిలి ఉన్న రోడ్లకు నిధులు మంజూరు చేయించేందుకు నల్లమిల్లి ప్రణాళికలుపెదరాయవరం గ్రామం మొత్తాన్ని సిమెంటు రోడ్ల మయం చేసేందుకు %మీరా% నల్లమిల్లి కృషి చేస్తుండటాన్ని కొనియాడుతున్న గ్రామస్తులు

# కాకినాడలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై మేధోమధన సదస్సు



**- జడ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో వైకాపా, ప్రజాసంఘాల నాయకుల హాజరు.**

కాకినాడ, అక్టోబర్ 18 (నిజం ప్రతినిధి): జై భీమ్ రావ్ భారత పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ తలపెట్టిన మేధోమధన సదస్సు కాకినాడ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా కాకినాడ ఇంద్రపాలెం సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో వేసి అక్కడినుండి కలెక్టరేట్ మీదుగా ర్యాలీగా బయలుదేరి డా బిఆర్ అంబేద్కర్ భవన్ వద్దకు చేరుకొని ప్రభుత్వం మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ పై మేధోమధన సదస్సు నిర్వహించారు. మొదటిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కాన్సీరామ్, పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి సదస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్, న్యాయవాది జగ్గారపు మల్లికార్జున అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా జై భీమ్ రావ్ భారత పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రావణ్ కుమార్ హాజరు కాగా, విశిష్ట అతిథులుగా మాజీ మంత్రి కురసాల కన్నబాబు మాజీ ఎంపీ వంగ గీత విశ్వనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఒక హాస్పటల్ నిర్మాణం చేయాలంటే 5 నుండి 60 కోట్ల రూపాయలు అవసరం అవుతుందని, బహుజనులను చదువుకు దూరం చేయాలనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. పి పి విధానం అంటే కూటమి ప్రభుత్వానికి ఇప్పటికీ కూడా పూర్తి అవగాహన రాలేదని, కేవలం బినామీలకు దూచిపెట్టడానికే పిపిపి విధానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ ఆరాటపడుతున్నారన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ కనుక చేస్తే పేద మధ్య దొరికితే విద్యార్థులు డాక్టర్లు చదవే అవకాశం పూర్తిగా లేకుండా పోతుందన్నారు. కోట్లు ఖర్చుపెట్టి డాక్టర్లు చదవే అవసరం ఎవరికి ఉంటుందని, ఇదంతా కోటమే ప్రభుత్వం పేదవారిని పేదవారిలా ఉంచడమే వారి ప్రధాన లక్ష్యమన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలను తీసుకొచ్చి 5వేల 600కోట్ల రూపాయలు బడ్జెట్లో వెచ్చిస్తే మిగిలిన 3వేల కోట్ల రూపాయలు కూటమి ప్రభుత్వం కేటాయించలేక ప్రైవేటీకరణ చేస్తుందని విమర్శించారు. సంవత్సరానికి 1000 కోట్ల రూపాయలు చొప్పున బడ్జెట్లో కేటాయించిన మూడు సంవత్సరాల 17 మెడికల్ కాలేజీలు పూర్తవుతాయని ఈ మాత్రం అవగాహన లేకుండా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పాలన చేస్తున్నారంటే సిగ్గుచేటన్నారు. నిరుపేదల విద్యార్థుల డాక్టర్ అనే డ్రీమ్ ను కూటమి ప్రభుత్వం బద్దలు చేస్తుందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మాత్రమే తమకు ప్రామాణికమన్నారు. 33 సంవత్సరాల లీజుకు ఇచ్చిన పిపిపి విధానం వల్ల వేల కోట్ల రూపాయల ధనార్జన చేయడం జరుగుతుందన్నారు. పిపిపి విధానంలో చంద్రబాబు పవన్ కళ్యాణ్ లోకేష్ బినామీలు మాత్రమే ఉన్నారని తెలియజేశారు. ఈ విధానంతో క్వాలిటీ లేని డాక్టర్లు రేపు సమాజంలోకి రాబోతారన్నారు. న్యాయవాదులు దాడిశెట్టి వీరబాబు గుగ్గిలపు హరీష్,కాకినాడ స్మార్ట్ సిటీ నియోజకవర్గం ఇంచార్జ్ గింజల చక్రవర్తి,డాక్టర్ భానుమతి, సీనియర్ న్యాయవాదులు పృధ్వి, శ్రీనివాస్, వైకాపా మహిళా నాయకులు రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, కృష్ణప్రియ, రాగిరెడ్డి బన్నీ, విద్యాసాగర్, హసేన్, ఎస్ఎఫ్ఐ సూరిబాబు, సతీష్, జీవివి వెంకటేశ్వరరావు, కాకిలేటి రవీంద్ర, సిద్ధాంతపు కొండబాబు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు యంత్రానికి శ్రీకారం చుట్టిన అనపర్తి మాజీ ఎం ఎల్ ఏ సత్తి

నిజం పత్రిక స్పెషల్ బ్యూరో (కాకినాడ జిల్లా ):కాకినాడ జిల్లా,అనపర్తి నియోజకవర్గం, పెదపూడి మండలం, పెదపూడి గ్రామానికి చెందిన సమ్మంగి దుర్గాప్రసాద్(ఎంపీటీసీ సభ్యులు) కొనుగోలు చేసిన నూతన వరి కోత యంత్రాన్ని శనివారం అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, శ్రీమతి ఆదిలక్ష్మి దంపతుల చేతుల మీదుగా శుభారంభం చేశారు. ఈ కార్యక్రమంలో మార్ని వెంకట్రావు, సత్తి వెంకట్ రెడ్డి, పోలరపు పండు, మేడిశెట్టి రవి, కరక విజయ్ దుర్గా ప్రసాద్, సాంబత్తుల రాధాకృష్ణ, కాకర రాము, కోనా గణేష్, అల్లివిల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు అండగా నిలుస్తున్న అన్నపూర్ణ స్వచ్ఛంద సేవ సంస్థ

**-బాధిత నిరుపేద కుటుంబాలకు అంత్యక్రియలు అనంతరం భోజన ఏర్పాట్లు**

**- ట్రస్ట్ నిర్వాకురాలు తోటలహరి**



వేములవాడ, అక్టోబర్ 18, (నిజం చెపుతాం): వేములవాడ పట్టణంలో శనివారం చంద్రగిరి శ్రీనివాస్ మృతిచెందగా, అతడి అంత్య క్రియల అనంతరం బాధిత కుటుంబానికి అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ భోజన సహకారం అందించింది. ఈ సందర్భంగా అన్నపూర్ణ స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకురాలు తోట లహరి మాట్లాడుతూ దురదృష్టవశాత్తు ఎవరైనా మరణిస్తే, సహకారం కోసం ట్రస్ట్ నెంబర్ ను సంప్రదిస్తే బాధిత కుటుంబానికి సకాలంలో భోజన సదుపాయం కల్పిస్తామని తెలిపారు. అత్యవసర సమయంలో స్పందించిన ట్రస్టుకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# వేములవాడ రాజన్నను దర్శించిన శ్రీశ్రీశ్రీ దత్తగిరి మహారాజ్





వేములవాడ,అక్టోబర్ 18,(నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని, బర్దిపూర్ (సంగారెడ్డి జిల్లా) కు చెందిన శ్రీ శ్రీ దత్తగిరి మహారాజ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి రాగానే ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వస్తి వచనాలతో స్వాగతం పలికారు. శ్రీ స్వామి వారి దర్శనం అనంతరం కళ్యాణ మండపంలో స్వామివారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదాన్ని ఆలయ అధికారులు మహారాజ్ గారికి అందజేశారు.వారి వెంట ప్రోటోకాల్ సహాయ కార్యనిర్వహణ అధికారి జి.అశోక్ కుమార్ ఆలయ పర్యవేక్షకులు రాజేందర్ ఆలయ అర్చకులు వేద పండితులు ఉద్యోగులు ఉన్నారు.

# బీసీ బంద్ కు మద్దతుగా న్యాయవాదుల విధుల బహిష్కరణ

**- బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం**

వేములవాడ,అక్టోబర్ 18,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు నేడు తలపెట్టిన రాష్ట్ర బీసీ బంద్ కు మద్దతుగా వేములవాడ కోర్టు ప్రధాన ద్వారం ముందు న్యాయవాదులు విధులు బహిష్కరించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షుడు గుడిసె సదానందం మాట్లాడుతూ రాష్ట్ర జనాభా ప్రాతిపదికన తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని పోరాటం చేయడం న్యాయబద్ధమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నేరెళ్ల తిరుమల్ గౌడ్, నాగుల సత్యనారాయణ, పిట్టల మనోహర్ ,కోళ్ల శ్రీనివాస్, కిషోర్ రావు, పర్లపల్లి అంజయ్య, పెంట రాజు, జంగం అంజయ్య, రేగుల రాజ్ కుమార్, బొడ్డు గంగరాజు, పంపరి శంకరయ్య ,కనపర్తి రాజశేఖర్, జనార్దన్, గుడిపల్లి మహేష్, ప్రశాంత్, అజయ్, మల్లేశం మహిళా న్యాయవాది పావని పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం 42% రిజర్వేషన్లు అమలు చేయాలి..



**- బీసీ బంద్ లో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 18 (నిజం చెపుతాం)మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన (బంద్ ఫర్ జస్టిస్ ) బీసీ బంద్ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బీసీ లకు చట్టసభలలో మరియు విద్యా, ఉద్యోగాలలో 42% చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేయడం జరిగింది.



# బిజెపి ద్వంద వైఖరి మానుకోవాలి..





**- వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 18 (నిజం చెపుతాం)తెలంగాణలో బీసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బంద్కు కాంగ్రెస్ పార్టీ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించడంతో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ఆధ్వర్యంలో చేపట్టిన బంధు కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారూ.ఈ సందర్భంగా వారు..వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి భారీ బైక్ ర్యాలీ చేపట్టారు.క్యాంపు కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా యూకో బ్యాంక్ చౌరస్తా గాంధీ చౌక్, డాక్టర్ బాలకష్టయ్య చౌరస్తా, శంకర్ గంజ్, ఇందిరా వివేకానంద చౌరస్తా పాలిటెక్నిక్ కొత్త బస్టాండ్ పొట్టి శ్రీరాములు చౌరస్తా రామాలయం వరుగు ర్యాలీని కొనసాగించి ఆర్టీసీ డిపో మీదుగా రాజీవ్ చౌరస్తా కు చేరుకున్నారు.ఈ సందర్భంగా రాజీవ్ చౌరస్తాలో ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు.రాజ్యాంగ సవరణతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న ఉద్దేశంతో ఆనాడు రాహుల్ గాంధీ కన్యాకుమారి టూ కాశ్మీర్ వరకు పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని ఆయన అన్నారు.అన్ని కులాలు అన్ని మతాలకు న్యాయం జరిగేలా న్యాయబద్ధంగా రాజ్యాంగం కల్పించిన హక్కులతో తెలంగాణలో ఇంటింటా సర్వే నిర్వహించిన బీసీ సర్వే ఆధారంగా 56% జనాభా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న ఉద్దేశంతో అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో క్యాబినెట్ ఆమోదం పొంది గవర్నర్, రాష్ట్రపతి ఆమోదాలకు పంపించారని తెలిపారు.అయితే ఇక్కడ రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన గవర్నర్ , రాష్ట్రపతి అధికార పార్టీకి మద్దతుగా నిలిచి 42 శాతం రిజర్వేషన్ బీసీ బిల్లును పెండింగ్లో పెట్టి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.రాజ్యాంగ సవరణ తోనే నేడు నరేంద్ర మోడీ బీసీ ప్రధానమంత్రిగా కొనసాగుతున్నారన్న విషయం మరవడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు.56% జనాభా ఉన్న బీసీ బిల్లుకు 42 శాతం రిజర్వేషన్తో అన్ని రాజకీయ పార్టీల మద్దతు తెలిపాయని నరేంద్ర మోడీ బీసీ రిజర్వేషన్లపై స్పందించకపోతే ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదని ఆయన హెచ్చరించారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్, పట్టణ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు, సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ కు మద్దతుగా సగర సంఘం..



**- సగర సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య సాగర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 18 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్సు డిపో వద్ద వనపర్తి జిల్లా సాగర ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ బంద్ కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బీసీ లకు చట్టసభలలో మరియు విద్యా, ఉద్యోగాలలో 42% చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ, నిరసన వ్యక్తం చేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మోడల తిరుపతయ్య సాగర్, ప్రధాన కార్యదర్శి చంద్రాయుడు,రాష్ట్ర సగర సంఘం కార్యదర్శి చీర్ల విష్ణు సాగర్ ,వనపర్తి పట్టణ మాజీ అధ్యక్షులు సుగురు మురళి సార్ తదితరులు పాల్గొన్నారు..

# నమో మిషన్ వందే గోమాతరం..

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 18 (నిజం చెపుతాం) వసుబారస్ 2025 (గోవత్స ద్వాదశి అని కూడా పిలుస్తారు) అక్టోబర్ 17, 2025 శుక్రవారం . ఈ పండుగ దీపావళి వేడుకలకు నాంది పలుకుతుంది మరియు ఆవు మరియు దాని దూడను పూజించే రోజు సందర్భంగా..పర్యావరణం, దేశి ఆవులు, తల్లిదండ్రులు, గురువులా యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం.సేంద్రియ ఎరువులు ఎక్కువగా వినియోగించాలని, వాటితోనే పంటలు పండించాలని గోపాల్స్ సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ శివ కుమార్ గారు పేర్కొన్నారు. వీటి గురించి విద్యార్థులు తల్లి దండ్రులకు చెప్పాలని సూచించారు. మొతిఘనపూర్ గ్రామం, బాలానగర్ మండలం ,మహబూబ్నగర్ జిల్లాలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నరేంద్ర మోడీ విచార్



మంచ్, గోపాల్స్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రకృతి, పర్యావరణం పై అవగాహన నిర్వహించారు. రసాయన ఎరువులతో పంటలు పండిస్తే క్యాన్సర్ వంటిరోగాల బారిన పడుతామన్నారు. ప్రతిఒక్కరూ ప్రకృతిని పరిరక్షించుకోవాలన్నారు. విద్యార్థి దశ నుంచే అందుకు కృషి చేయాలని సూచించారు. రసాయన ఎరువుల వాడకాన్ని మరియు ప్లాస్టిక్ వాడకాన్ని కూల్ డ్రింక్ ప్యాకెట్ ఫుడ్ సాధ్యమైనంత వరకు నివారించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సంస్థ ప్రతినిధి పెరివార్ స్వామి(తమిళనాడు), ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ గురువు గారు, ఉపాధ్యాయ బృందం నరేంద్ర మోడీ విచార్ మంచ్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు మల్లేష్ గడ్డల, ఉపాధ్యక్షులు తోట శివశంకర్, సెక్రెటరీ కటిక బాలాజీ మరియు శివాజీ యువసేన సభ్యులు చౌడని చంద్రకాంత్, చౌడని గణేష్ పాల్గొనడం జరిగింది.

# బీసీ బంద్ కు మద్దతుగా ఆల్ ట్రేడ్ యూనియన్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 18 (నిజం చెపుతాం)ఆల్ ట్రేడ్ యూనియ
ఎన్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఆల్ ట్రేడ్ య
ూనియన్ నాయకులు ఆటో ర్యాలీగా బయలుదేరడం జరిగింది 60శాతం ఉన్న బీసీల
ం 42 శాతం రిజర్వేషన్ సాధనకై అన్ని కార్మిక సంఘాలు ర్యాలీగా బయలుదేరి మద్దత
ు పలకడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్ గారు బి ఆర్ టి యు పట్టణ అధ్యక్షులు ఎం నాగేష్ గారు బి ఆర్ టి యు కార్మిక నాయకులు వీరేష్ శీను ఐ ఎన్ టి సి టోన్ ప్రెసిడెంట్ బాబు మియా గారు బి ఆర్ టి యు నాయకులు సమీర్ చెన్నయ్య తిరుపతి గారు బస్టాండ్ నాగరాజు గారు తదితరులు పాల్గొనడం జరిగింది



# బీసీ బంద్ లో పాల్గొన్న ఎన్ఎస్యుఐ నాయకులు

**- ఎన్ఎస్యుఐ జిల్లా నాయకులు శ్రీకాంత్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 18 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసిలకు)42% రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్ చేయడం జరిగింది. బీసీల హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ఈ బంద్ను, కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటించడం తో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మరియు పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎం ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఎన్ ఎస్ యు ఐ నాయకులు వనపర్తి పట్టణంలో బంద్ను పూర్తిస్థాయిలో సహకరించడం జరిగింది.విద్యా సంస్థలు బందున్నాళ్లు మరియు కాలేజీల వద్దకు నాయకులు ఉదయాన్నే వెళ్లి, బీసీల న్యాయమైన డిమాండ్కు మద్దతుగా వాటిని మూసివేయించారు. విద్యార్థులు మరియు బోధనా సిబ్బంది బంద్కు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎన్ ఎస్ యు ఐ నాయకులు బి.శ్రీకాంత్, గంధం కుమార సంగక్కర, అనిల్,శివ,అబ్రార్, మాథన్,భాను,నరేష్ , శ్రీకాంత్,అశోక్,సిద్ధు, శంకర్,లక్ష్య,మల్లేష్,చందు,శరత్,తదితరులు పాల్గొన్నారు





# బీసీ బంద్కు మద్దతుగా ఆల్ ట్రేడ్ యూనియన్

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

వేములవాడ,అక్టోబర్ 18,(నిజం చెపుతాం)మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1639 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున లక్ష్మీగణపతి కాంప్లెక్స్ వద్ద పేద మహిళలకు దాతలు అందించిన సహకారంతో చీరల పంపిణీతో పాటు అన్నదానం మరియు రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా కీ.శే.ఇట్టేడు జగదీశ్వరయ్య శారదాదేవి గార్ల జ్ఞాపకార్థం వీధి కూతురు అల్లుడు హైదరాబాద్ వాస్తవ్యులు డాక్టర్ విష్ణు వందన డాక్టర్ రామకృష్ణ దంపతులు, ధన చతుర్దశి సందర్భంగా హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీమతి. సంధ్య మరియు కుటుంబ సభ్యులు, కూతురు జయంతి సందర్భంగా మర్రి నిశాంత్ వీణ దంపతులు శాశ్వత దాతలుగా డాక్టర్. జువ్వాడి వెంకటేశ్వర రావు స్నేహాలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉనార్నరని, ఒక్కపూట పేదలకు భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ వొద్యాల వేణు పాత సంతోష్ ప్రతాప నటరాజు పొలాస రాజేందర్ పసుల శ్రీధర్ సగ్గు రాపల్ తదితరులు పాల్గొన్నారు





# నర్సంపేట లో బీసీ 42% రిజర్వేషన్ కొరకై బంద్ విజయవంతం.






నర్సంపేట మండలం 18అక్టోబర్ 2025 (నిజం చెపుతాం ):బీసీలకు రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రేపు తలపెట్టిన " తెలంగాణ రాష్ట్ర బంద్ " కార్యక్రమన్ని, లంబాడా %జీూజ% నర్సంపేట కమిటి, యం యల్ ఏ దొంతి మాధవ రెడ్డి ఆదేశాను సారం కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షులు రామన్న ఆధ్వర్యంలో మండలంలోని కార్యకర్తలు, ప్రముఖులు,లంబాడా %జీూజ% నర్సంపేట డివిజన్ కమిటీ సభ్యులు,నెక్కొండ మండల కమిటీ నాయకులు %దీజ% బంద్ లో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతఅగ్రవర్ణ పాలనలో జనాభాలో 85 శాతం ఉన్న అన్ని వర్గాలను విద్యాలో మరియు రాజకీయపరంగా అణిచివేస్తూ.. రాజకీయంగా వాడుకొని కాలం గడుపుకుంటూ వస్తున్నారుబీసీలకు విద్యా ఉద్యోగ రంగాలో 42 శాతం రిజర్వేషన్స్ వచ్చేవరకు ..జరగే ఉద్యమంలో అధిక సంఖ్యలో పాల్గొని మరింత ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు.

# కింగ్‌తో మరోసారి

కొంత విరామం తర్వాత చిరంజీవి సినిమాతో మళ్లీ హీరోయిన్‌గా రీఎంట్రీకి సిద్ధమైంది నయనతార. 'మన శంకరవరప్రసాద్ గారు' పేరుతో అనిల్ రావుపూడి తెరకెక్కిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటోంది. నయన్ నుంచి 'మూకుత్తి అమ్మన్2' కూడా రావాల్సి ఉంది. ఈ సినిమాకు సుందర్ సీ దర్శకత్వం వహిస్తుండగా, డాక్టర్ ఇషారి కే గణేశ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉండగా, నయన్ తెలుగులో మరో సినిమాలో ఛాన్స్ కొట్టేసినట్టు తెలుస్తోంది.అక్కినేని నాగార్జున తన 100వ సినిమాను ఇటీవలే పట్టాలెక్కించిన విషయం తెలిసిందే. తమిళ దర్శకుడు రా కార్తీక్ దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఈ సినిమాకు 'లాటరీ కింగ్' అనే టైటిల్‌తో రానుందని ప్రచారం జరుగుతోంది. ఇందులో నాగార్జున జంటగా టబు నటించబోతోందని ఇటీవల వార్తలు వచ్చాయి. కానీ, ఆరోగ్య కారణాల దృష్ట్యా టబు ఈ ప్రాజెక్టుకు దూరమవుతున్నారనేది తాజాగా అందుతున్న సమాచారం. దీంతో ఆ స్థానాన్ని నయనతారతో భర్తీ చేసే ఆలోచనలో ఉందట చిత్రబృందం. నాగ్ కలయికలో గతంలో 'బాస్' సినిమా వచ్చింది. ఆ సినిమా ఫలితం మాట అటుంచితే.. ఈ జంట మాత్రం తెరపై ప్రేక్షకులను అలరించింది. ఇన్నేళ్ల తర్వాత మళ్లీ ఈ కాంబో సెట్ అయ్యే అవకాశం అవుతుంటం ఆసక్తిని రేకెత్తిస్తోంది.





# మా చిత్రం అందరికీ కనెక్ట్ అయింది

సిద్దు జొన్నలగడ్డ కథానాయకుడిగా తెరకెక్కిన తాజాచిత్రం 'తెలుసు కదా'. శ్రీనిధిశెట్టి, రాశిఖన్నా హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాకు ప్రముఖ స్టైలిష్ నీరజ కోన దర్శకత్వం వహించారు. పీపుల్‌మీడియాఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. అక్టోబర్ 17న విడుదలైన ఈ చిత్రం ప్రస్తుతం థియేటర్లలో సందడి చేస్తోంది. పాజిటివ్ టాక్ సొంతం చేసుకొని, ప్రేక్షకాదరణ పొందుతుండటంతో మేకర్స్ శుక్రవారం ప్రెస్‌మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా హీరో సిద్దు మాట్లా డుతూ.. "తెలుసు కదా' సినిమా నేను చేయాలని డిసైడ్ అయినప్పుడు నా మనసులో ఒక భయం ఉండేది. నటుడిగా కాదు రైటర్‌గా భయం ఉండేది. ప్రతి సీన్‌లో పంచులు లేకపోతే థియేటర్‌ను హోల్డ్ చేయగలమా లేదా అన్నదే ఆ భయం. ఇప్పుడు నాకు ఆ భయం పోయింది. హౌస్‌ఫుల్ షోస్ చూస్తుంటే మేము సక్సెస్ అయ్యామనే ఆనందం కలిగింది. ప్రేక్షకులకు వరుణ్ వినోదం పంచుతాడు. పాత్రలన్నీ ప్రేక్షకులకు కనెక్ట్ అవుతాయి" అన్నారు. డైరెక్టర్ నీరజ కోన మాట్లాడుతూ.. "ఇది నా ఫస్ట్ ఫిలిమ్.సినిమా కు వస్తున్నా రెస్పాన్స్ చూస్తుంటే చాలా ఎమోషనల్‌గా ఉంది. మేము కనెక్ట్ అయిన పాయింట్‌కి ఆడియన్స్ కూడా అంతే అద్భుతంగా కనెక్ట్ కావడం చాలా ఆనందాన్నిచ్చింది" అన్నారు. 'ఈ సినిమా కు క్లాస్ థియేటర్‌లో, మాస్ థియేటర్లో విజిల్స్ పడుతున్నాయి. ఆడియన్స్ చాలా ఓన్ చేసుకుంటున్నారు. టిల్లు మీ అందరిని నవ్విస్తే వరుణ్ అందరికీ కనెక్ట్ అవుతాడు' అని నటుడు వైవా హర్ష తెలిపారు.



# పవన్ కల్యాణ్ గురించి సమంత ఆసక్తికర వ్యాఖ్యలు

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అంటే వెండితెరపై ఒక పవర్–ప్యాక్డ్ పెర్ఫార్మర్. కానీ కెమెరా ముందు ఎంత ఎనర్జీ చూపిస్తారో, బయట అంత సింపుల్‌గా, మొహమాటంగా ఉంటారని ఆయనతో పనిచేసిన వారు చెబుతుంటారు. సరిగ్గా ఇదే విషయాన్ని నటి సమంత గతంలో ఓ ఇంటర్వ్యూలో పంచుకోగా, ఆ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో మరోసారి చక్కర్లు కొడుతున్నాయి.'అత్తారింటికి దారేది' సినిమా షూటింగ్ సమయంలో జరిగిన ఓ ఆసక్తికరమైన సంఘటనను సమంత గుర్తుచేసుకున్నారు. స్విట్జర్లాండ్‌లో ఒక పాట చిత్రీకరణ జరుగుతున్నప్పుడు, అక్కడున్న జనాలను చూసి పవన్ కల్యాణ్ డ్యాన్స్ చేయడానికి చాలా ఇబ్బంది పడ్డారని ఆమె తెలిపారు. "అంతమంది జనం చూస్తుంటే నేను చేయలేను" అంటూ ఆయన నేరుగా కారవాన్‌లోకి వెళ్లిపోయారని సమంత వివరించారు.ఆ సమయంలో దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ జోక్యం చేసుకుని, "మీరు చేయగలరు.. రండి.." అంటూ పవన్‌ను ఒప్పించే ప్రయత్నం చేశారని చెప్పారు. అప్పుడు పవన్, "నేను చేయగలనంటారా?" అని త్రివిక్రమ్‌ను అడగటం చూసి తాను నివ్వెరపోయానని సమంత అన్నారు. "అంత పెద్ద స్టార్ అయ్యుండి కూడా అంత సింపుల్‌గా, మొహమాటంగా ఎలా ఉంటారా అని నాకు చాలా ఆశ్చర్యం వేసింది. ఆయన బయటకు అలా కనిపిస్తారు కానీ, పది మందిలో ఏదైనా చేయాల్సి వస్తే చాలా సిగ్గుపడతారు" అంటూ పవన్ వ్యక్తిత్వం గురించి సమంత చేసిన ఈ వ్యాఖ్యలు ఆయన అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

# పంచాయతీ సెక్రటరీ శ్రీరామ్ వస్తున్నాడు!

శ్రీశివాజీ ప్రొడక్షన్స్ మరో కొత్త ప్రాజెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సుధీర్ శ్రీరామ్ రచనాదర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో శివాజీ, లయ జంటగా నటిస్తున్నారు. '90ఎస్' వెబ్‌సిరీస్‌లో శివాజీతో కలిసి నటించిన బాల నటుడు రోహన్, అలీ, ధనరాజ్ తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రంలో శివాజీ పంచా యతీ సెక్రెటరీ శ్రీరామ్ పాత్రలో కనిపించనున్నారు.దీపావళి సందర్భంగా టీమ్ విడుదల చేసిన పోస్టర్‌లో జీపీ సెక్రెటరీ శ్రీరామ్.. తన కుటుంబంతో కలిసి దీపావళి పండుగ చేసుకునేందుకు పటాకులు తీసుకుని వెళుతున్నట్టు అర్థమవుతోంది. ఇక ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్, ఇతర విశేషాలు చిత్రబృందం వెల్లడించాల్సి ఉంది. ఈ చిత్రానికి సంగీతం: రంజిన్ రాజ్‌బీ కెమెరా: రిత్విక్‌రెడ్డిబీ ఎడిటర్: బాలు మనోజ్ డీబీ నిర్మాత: శివాజీ సొంటినేనిబీ రచనాదర్శకత్వం: సుధీర్‌శ్రీరామ్.



# 'జటాధర' ట్రైలర్ రిలీజ్ చేసిన మహేశ్ బాబు

యంగ్ హీరో సుధీర్ బాబు, బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సూపర్ నేచురల్ ఫాంటసీ థ్రిల్లర్ 'జటాధర' ట్రైలర్ వచ్చేసింది. సూపర్ స్టార్ మహేశ్ బాబు శుక్రవారం ఈ ట్రైలర్‌ను తన ఎక్స్ ఖాతా ద్వారా విడుదల చేశారు. "ఇదే జటాధర ట్రైలర్. ఈ సినిమా గొప్ప విజయం సాధించాలని చిత్ర బృందానికి నా శు భాకాంక్షలు" అని పోస్ట్ చేశారు. విడుదలైన కాసేపటికే ఈ ట్రైలర్, ప్రేక్షకులను భయంతో వణికిస్తూ సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.ట్రైలర్‌ను బట్టి చూస్తే, ఈ కథ ప్రాచీన కాలంలోని క్షుద్రశక్తుల చుట్టూ తిరుగుతుందని అర్థమవుతోంది. పూర్వకాలంలో టన్నుల కొద్దీ సంపదను భూమిలో పాతిపెట్టి, దానిని కాపాడేందుకు 'పిశాచ బంధనం' వంటి భయంకరమైన మంత్రాలతో బంధించేవారని ట్రైలర్‌లో చూపించారు. దెయ్యాలు లేవని నిరూపించాలనుకునే ఒక పరిశోధకుడు, అనుకోకుండా ఆ బంధనాన్ని విచ్ఛిన్నం చేసి 'ధన పిశాచి'ని బయటకు రప్పిస్తాడు. ఆ తర్వాత జరిగే పరిణామాలు ఉత్కంఠ రేపుతున్నాయి

ఈ సినిమా కోసం సుధీర్ బాబు తనను తాను పూర్తిగా మార్చుకున్నట్లుతెలుస్తోంది. మునుపెన్నడూ చూడని భయంకరమైన గెటప్‌లో ఆయన కనిపించారు. ముఖ్యంగా, మట్టిలో నుంచి రక్తాన్ని తాగే ఒక సన్నివేశం ఒళ్లు గగుర్పొడిచేలా ఉంది. మరోవైపు, సోనాక్షి సిన్హా ప్రతీకారంతో రగిలిపోయే 'ధన పిశాచి' పాత్రలో అత్యంత క్రూరంగా, భయానకంగా కనిపించి ఆశ్చర్యపరిచారు. అవసరాల శ్రీనివాస్, శిల్పా శిరోద్కర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో విజువల్స్, నేపథ్య సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. సమీర్ కల్యాణి సినిమాటోగ్రఫీ, రాజీవ్ రాజ్ సంగీతం ట్రైలర్‌కు ప్రాణం పోశాయి. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో నవంబర్ 7న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

